# AI-powered lessons for UG & PG courses soon

## TGCHE chief says plan is to develop learning material and integrate it with AI platforms

**MEGHNA NATH** @Hyderabad

THE Telangana State Council of Higher Education (TGCHE) is planning the introduction of AI-powered lessons for undergraduate and postgraduate courses from the next academic year. With the focus on revising the curriculum to align with global industry demands, the initiative unfolds as a pragmatic move to modernise higher education in Telangana to improve employability.

TGCHE Chairman Prof. V Balakista Reddy told *TNIE*: "Today, AI is invaluable for all of us. Education is no exception to that. If Telangana aims to lead India's knowledge economy under Vision 2047, AI integration into higher education must be systematic, inclusive, ethical and future-ready. Institutions must evolve from knowledge transmitters into healthcare, climate resilience, urban planning, governance and advanced manufacturing."

"Last year, we started the curriculum revision. It is a continuous process, and this time, the emphasis is on introducing innovative courses that have not been widely explored in traditional education systems," Balakista added.

Some of the new proposed programmes include — Defence and Security Studies, Aviation Technology and Airport Management, Aerospace Management, Rural Development, Tourism and Hospitality, and Hospital Administration and Health Management. These courses are expected to be offered at both undergraduate and postgraduate levels.



Elaborating on AI-powered learning support, Balakista stated that a key feature of the initiative will be the introduction of AI-powered learning support. "The plan is to prepare structured learning materials and integrate them with AI platforms to assist students in understanding complex and emerging subjects," he stressed.

The TGCHE chairman explained that the AI system will function as a supplementary learning tool and will not replace lectures. "Instead," he said, "The AI-powered lectures will help students to access quality educational content, especially in specialised fields where trained faculty may be limited. The system is intended to bridge the urban-rural education gap."

He added that with widespread smartphone access, students in rural areas will be able to gain advanced learning resources and course materials efficiently.

Telangana Today

# TG bets on AI tutor for new-age courses

YUVRAJ AKULA
Hyderabad

College students in Telangana will soon have AI tutors assisting them in learning subjects.

In a first of its kind, the Telangana Council of Higher Education (TGCHE) has unveiled its ambitious plans to introduce AI tutors in higher education institutions from the forthcoming academic year. An AI tutor is a digital teaching assistant, which helps students learn by providing personalised guidance, explanation, and feedback, similar to a teacher.

Speaking to 'Telangana Today', TGCHE Chairman Prof V Balakista Reddy said the AI tutors are aimed at complementing degree lecturers in emerging courses that are to be rolled out for the forthcoming year.

## Industry-ready courses

- BA Defence, Security and Political Science
- BCom Finance Technology
- BCom International Banking, Finance and Accounts
- BCom e-Commerce, m-Commerce, and Digital Marketing
- BBA Airport, Airlines and Airspace Management
- BSc Multimedia Design and Animation
- BSc Food Security, Food Technology Management
- BBA Rural Management
- MA Aviation Management
- MA Defence and Security Studies

"Content is being developed and this learning material will be integrated with an AI platform, which will teach, guide and explain the lesson besides clearing doubts, if any, of students," he said.

The AI tutor initiative will be rolled out for teaching new innovative UG and PG programmes such as BA Defence, Security and Political Science, BBA Aviation Management, MA Aviation Management, and MA Defence Security Studies.

Nearly 15 new UG and PG programmes are on the anvil in the State for the academic year 2026-27. "The new programmes will have technology, management, governance and law components, ensuring the graduates get expertise in multiple domains thereby increasing their employability quotient. Nearly 50 new airports are to be established across the country, and to cater to the growing needs of aviation sector, we are launching BBA Airport, Airline, and Airspace Management programme," Dr Reddy said.

The TGCHE has already issued notification inviting applications from degree and PG colleges to offer new courses and has scheduled a meeting with vice chancellors of conventional universities to discuss the new programmes.

# ఉన్నత విద్యలో ఎన్ఈపీ-2020 అమలు

- వీసీల సమావేశంలో ఏకగ్రీవ ఆమోదం
- కాకతీయ వర్సిటీకి సీపీగెట్ నిర్వహణ బాధ్యతలు



విద్యామండలి న్యూస్ లెటర్‌ను ఆవిష్కరిస్తున్న బాలకిష్టారెడ్డి, వైస్ ఛాన్సలర్లు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 అమలు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో శనివారం జరిగిన ఏడు సంప్రదాయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశంలో అందుకు ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నిర్ణయం వల్ల న్యాక్, ఎన్‌బీఏ, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ తదితర వాటిల్లో విశ్వవిద్యాలయాలకు మెరుగైన ప్రయోజనాలు లభిస్తాయి. కేంద్ర ప్రభుత్వం, ఆయా విభాగాల నుంచి పరిశోధన నిధులను ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయి. మండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యామండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, మహమ్మద్ అలీ, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్, వీసీలు ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రతాప్‌రెడ్డి, ఎం.కుమార్, ఉమేష్‌కుమార్, యాదగిరిరావు, సూర్య ధనుంజయ్, జీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్ఈపీ-2020లో భాగంగా మైనర్ డిగ్రీలు అందించడం, క్రెడిట్ల బదిలీ విధానం, మల్టీ డిసిప్లినరీ కోర్సులు, మల్టిపుల్ ఎంట్రీ-మల్టిపుల్ ఎగ్జిట్ విధానం అమలుకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించేందుకు సంప్రదాయ వర్సిటీల వీసీలతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## ఇవీ ముఖ్య నిర్ణయాలు...

★ మూడేళ్ల యూజీ డిగ్రీకి కనీసం 120 క్రెడిట్లు, నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీకి 160, పీజీ కోర్సులకు 80 క్రెడిట్లు ఉండేలా క్రెడిట్ వ్యవస్థను అమలు చేస్తారు.

★ కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నూతన యూజీ, పీజీ కోర్సులను ప్రారంభించేందుకు వచ్చిన ప్రతిపాదనలను వీసీలు ఆమోదించారు.

★ 2026-27లో ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష(సీపీగెట్) నిర్వహణ బాధ్యతను కాకతీయ వర్సిటీకి అప్పగించారు.

★ ఇంటర్ విద్యార్హతతో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్లనూ సీపీగెట్ ద్వారా భర్తీ చేస్తున్నారు. దానివల్ల డిగ్రీ ఫలితాలు వచ్చే వరకు వారు ప్రవేశాల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. అవసరమైతే ప్రత్యేకంగా వారికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రభుత్వ ఆమోదం కోసం లేఖ రాశారు. ★ సిలబస్ రూపకల్పన, క్రెడిట్ల కేటాయింపు, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లకు అవసరమైన బోధనా గంటలపై నిర్ణయానికి సంబంధించి విద్యామండలి రూపొందించిన మార్గదర్శకాలను ఆమోదించారు.

## వచ్చే ఏడాది నుంచే

# డిగ్రీ, పీజీల్లో కొత్త విధానం

- మూడేండ్ల డిగ్రీకి 120, నాలుగేండ్లకు 160 క్రెడిట్లు
- కేయూకు సీపీజీఈటీ నిర్వహణ బాధ్యత
- ఉమ్మడి అకడమిక్ క్యాలెండర్‌కు టీజీసీహెచ్ఈ నిర్ణయం



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో వచ్చే విద్యాసంవత్సరం (2026-27) నుంచి డిగ్రీ, పీజీ కోర్సుల్లో కొత్త విధానం అమలు చేయాలని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకున్నది. శనివారం మాసబ్ ట్యాంక్ లోని టీజీసీహెచ్ఈ ఆఫీస్‌లో కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన యూనివర్సిటీ వీసీల సమావేశం జరిగింది. డిగ్రీ, పీజీ కోర్సుల్లో క్రెడిట్ సిస్టమ్ మార్పు, మల్టిపుల్ ఎంట్రీఎగ్జిట్ విధానం, ఉమ్మడి అకడమిక్ క్యాలెండర్ వంటి అంశాలపై వీసీలు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

**కొత్త క్రెడిట్ విధానం ఖరారు..**

ఎన్ఈపీ నిబంధనల ప్రకారం కోర్సుల క్రెడిట్ నిర్మాణాన్ని టీజీసీహెచ్ఈ ఖరారు చేసింది. ఇకపై మూడేండ్ల సాధారణ డిగ్రీ పూర్తి చేయాలంటే కనీసం 120 క్రెడిట్లు సాధించాలి. నాలుగేండ్ల హానర్స్ లేదా రీసెర్చ్ డిగ్రీకి 160 క్రెడిట్లు, పీజీ కోర్సులకు కనీసం 80 క్రెడిట్లు ఉండాలని నిర్ణయించారు. వీటితోపాటు మైనర్ డిగ్రీలు, క్రెడిట్ బదిలీ, ఒక కోర్సు మధ్యలో ఆపేసి మళ్లీ చేరే (మల్టీపుల్ ఎంట్రీ ఎగ్జిట్) విధానంపై మార్గదర్శకాలు రూపొందించేందుకు వీసీలతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.

**వర్సిటీలకు ఉమ్మడి క్యాలెండర్ : బాలకిష్టారెడ్డి**

రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో ఒకేసారి తరగతులు, పరీక్షలు నిర్వహించేలా 2026-27 విద్యాసంవత్సరానికి ఉమ్మడి అకడమిక్ క్యాలెండర్ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించినట్టు టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. దీనికోసం విద్యామండలితో వర్సిటీలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యాశాఖ జారీ చేసిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను వర్సిటీ స్థాయిలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు అమలు చేయాలని వీసీలను కోరారు. ఈ మార్పుల వల్ల వర్సిటీలకు నాక్, ఎన్ఐఆర్ఎఫ్ వంటి జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానాలు లభిస్తాయన్నారు. జాతీయ స్థాయి పోటీ, పరిశోధన నిధులను ఆకర్షించడానికి ఎన్ఈపీ అమలు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సిలబస్ రూపకల్పన, ఇంటర్న్‌షిప్స్, అప్రెంటిస్‌షిప్స్‌లో యూజీసీ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం కౌన్సిల్ న్యూస్ లెటర్ ను వీసీలతో కలిసి బాలకిష్టారెడ్డి రిలీజ్ చేశారు. ఈ సమావేశంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్ కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, వీసీలు కుమార్ మొలుగరం, ప్రతాప్ రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, ఉమేశ్ కుమార్, సూర్యధనుంజయ, యాదగిరిరావు, జీఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కేయూకు సీపీజీఈటీ బాధ్యతలు..

వచ్చే విద్యాసంవత్సరం (2026–27) రాష్ట్రస్థాయి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్) నిర్వహణ బాధ్యతను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీకి కౌన్సిల్ అప్పగించింది. ఇప్పటిదాకా ఈ పరీక్షను ఓయూ నిర్వహించేది. ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల కోసం అవసరమైన సమయంలో ప్రత్యేక ప్రవేశపరీక్ష పెట్టాలని నిర్ణయించారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో డిగ్రీ, పీజీ కోర్సులను ప్రారంభించేందుకు వీసీలు ఒకే చెప్పారు.

# ఇంటర్ టు.. ఎనీ డిగ్రీ!

**డిగ్రీలో పది కొత్త కోర్సులు • 8 కోర్సుల్లో ఎనీ ఇంటర్ వారికి అడ్మిషన్లు • ఆర్టిఫీషియలే కాదు... బిజినెస్ ఇంటెలిజెన్స్ కూడా**

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ) : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్ కోర్సు.. ఇంజినీరింగ్‌లో ప్రాచుర్యం పొందిన కోర్సు. ఇదే కోవలో కొత్తగా బిజినెస్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్ కోర్సు కూడా రాబోతున్నది. వ్యాపార డాటాను సేకరించడం, ప్రాసెస్ చేయడం, విశ్లేషించడం ఈ కోర్సు ప్రత్యేకత. తెలుగులో ఈ కోర్సును వ్యాపార మేధస్సు విశ్లేషణగా పిలుస్తాం. జాతీయంగా బిజినెస్ డాటా సైంటిస్టులకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో 2026-27 విద్యాసంవత్సరం నుంచి ఈ కొత్త కోర్సును మన దగ్గర ప్రవేశపెట్టాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ కోర్సులో ఎనీ ఇంటర్ విద్యార్థులు చేరవచ్చు. అంటే ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ వంటి కోర్సులు పూర్తిచేసిన వారు ప్రవేశాలు పొందవచ్చు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్తగా బీబీఏ రూరల్ మేనేజ్‌మెంట్ కోర్సును సైతం ఉన్నత మండలి ప్రవేశపెట్టనున్నది. ఈ కోర్సు పూర్తిచేసిన తర్వాత ఎఫ్‌పీవో కో ఆర్డినేటర్లు, వ్యవసాయ వ్యాపార కంపెనీల్లో ఉద్యోగాలు పొందవచ్చు. వచ్చే విద్యాసంవత్సరం 10 కొత్త డిగ్రీ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో 8 కోర్సుల్లో ఎనీ ఇంటర్ విద్యార్థులు చేరవచ్చు. ఒక్క బీఎస్సీ మల్టీమీడియా డిజైన్ అండ్ యానిమేషన్, బీఎస్సీ ఫుడ్ సెక్యూరిటీ ఫుడ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో మాత్రమే సైన్స్ విద్యార్థులకు ఎంట్రీ ఉంటుంది.

**కొత్త కోర్సులివే..**

- బీఏ డిఫెన్స్ సెక్యూరిటీ, పొలిటికల్ సైన్స్
- బీకాం ఫిన్‌టెక్
- బీకాం బిజినెస్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్
- బీకాం ఈ కామర్స్, ఎం కామర్స్ డిజిటల్ మార్కెటింగ్
- బీబీఏ ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్, ఎయిర్‌స్పేస్ మేనేజ్‌మెంట్
- బీబీఏ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ మేనేజ్‌మెంట్
- బీబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్
- బీబీఏ రూరల్ మేనేజ్‌మెంట్
- బీఎస్సీ మల్టీమీడియా డిజైన్ అండ్ యానిమేషన్
- బీఎస్సీ ఫుడ్ సెక్యూరిటీ ఫుడ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్

## జాబ్ గ్యారెంటీ కోర్సులివి



మన దగ్గర ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులు ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. దీంతో జాబ్ గ్యారెంటీ కోర్సులకు రూపకల్పన చేశాం. ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్, ఎయిర్‌స్పేస్ మేనేజ్‌మెంట్, ఫెన్స్ సెక్యూరిటీ వంటి రంగాల్లో ఉద్యోగాలున్నాయి. కానీ నైపుణ్యం గల యువత లేరు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ రంగంలోనూ భారీ అవకాశాలున్నాయి. అవగాహన, శిక్షణ పొందిన వారు దొరకడంలేదు. దీంతో పది కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తాం. ఏఐ ట్యూటర్లను వినియోగించి పాఠాలు బోధిస్తాం.

– ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి,
ఉన్నత విద్యామండలి చైర్మన్

# ఇక డిగ్రీ, పీజీల్లో క్రెడిట్ విధానం

## మూడేళ్ల డిగ్రీకి 120, నాలుగేళ్ల ఆనర్స్‌కు 160, పీజీకి 80 కనీస క్రెడిట్లు

- ప్రస్తుత గ్రేడింగ్ విధానం స్థానంలో... వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- ఉన్నత విద్యామండలి నిర్ణయం
- డిగ్రీ మధ్యలో ఆపేయవచ్చు.. భవిష్యత్తులో కొనసాగించవచ్చు
- యూజీ కోర్సుల్లోనూ ఇంజనీరింగ్ తరహాలో మైనర్ డిగ్రీ

హైదరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఇప్పటివరకు ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కోర్సుల్లో ఉన్న క్రెడిట్ విధానం డిగ్రీ, పీజీ కోర్సుల్లోనూ అమల్లోకి రానుంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అన్ని యూజీ, పీజీ కోర్సుల్లో క్రెడిట్ విధానం అమలుచేయాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఇప్పటివరకున్న గ్రేడింగ్ విధానం స్థానంలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు. ఉత్తీర్ణత సాధించాలంటే మూడేళ్ల డిగ్రీలో కనీసం 120 క్రెడిట్‌లు, నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీకి 160, పీజీ కోర్సుల్లో ఉత్తీర్ణతకు కనీసం 80 క్రెడిట్లు సాధించాల్సి ఉంటుంది. ఈమేరకు విశ్వవిద్యాలయాలు ఉపకులపతుల (వీసీ)తో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. ఈ విధానానికి ప్రభుత్వ విశ్వవిద్యాలయాల వీసీలందరూ ఆమోదం తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శనివారం మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. రాష్ట్రంలోని ఉన్నత విద్యకు సంబంధించిన ముఖ్యమైన విద్యా, విధానపరమైన అంశాలపై చర్చించారు. ఇప్పటివరకు బీటెక్‌లో ఉన్న విధంగా మైనర్ డిగ్రీలు, క్రెడిట్



కొత్త క్రెడిట్ విధానాన్ని విడుదల చేస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, పలు వర్సిటీల ఉపకులపతులు

నిర్మాణం, క్రెడిట్ బదిలీ విధానం, మల్టీడిసిప్లినరీ ప్రోగ్రామ్, మల్టిపుల్ ఎంట్రీ-మల్టిపుల్ ఎగ్జిట్ విధానం అమలుకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించేందుకు సంప్రదాయ విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుత విధానంలో యూజీ, పీజీ కోర్సులు మధ్యలో మానేస్తే తర్వాత కొనసాగించలేరు. కొత్తగా అమలు చేయబోయే మల్టిపుల్ ఎంట్రీ, ఎగ్జిట్ విధానంలో విద్యార్థి డిగ్రీ ప్రథమ సంవత్సరం పూర్తిచేసి మానేస్తే సర్టిఫికెట్ కోర్సుగా పరిగణించి పట్టా ఇస్తారు. ద్వితీయ సంవత్సరంలో మానేస్తే డిప్లొమా అందిస్తారు. భవిష్యత్తులో ఎప్పుడైనా తర్వాతి కోర్సు పూర్తిచేసే అవకాశం ఉంటుంది. అది పూర్తిచేసి మూడేళ్ల డిగ్రీ పట్టా పొందవచ్చు.

### వచ్చే ఏడాది నుంచి ఎన్ఈపీ ప్లస్ అమలు

2026-27 విద్యా సంవత్సరం నుంచి యూజీ, పీజీ కోర్సులలో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 ప్లస్ విధానాన్ని అమలు చేయాలని తీర్మానించారు. ఎన్ఈపీలోని ఉత్తమ విధానాలతోపాటు రాష్ట్ర అవసరాలకు సరిపడే ఇతర విధానాలనూ ఎన్ఈపీ ప్లస్ పేరుతో అమలు చేస్తామని బాలకిష్టారెడ్డి తెలిపారు. కొత్త మార్పులతో నాణ్యత పెరుగుతుందని, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ వంటి గుర్తింపు, ర్యాంకింగ్ వ్యవస్థల్లో విశ్వవిద్యాలయాలకు మెరుగైన ప్రయోజనాలు లభించడంతో పాటు జాతీయ స్థాయి పోటీ నిధులు, పరిశోధన నిధులను ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయన్నారు. కాగా 2026-27 విద్యా సంవత్సరానికి కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణ బాధ్యతను వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయానికి అప్పగించారు. అలాగే "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జూన్ 12 వరకు విశ్వవిద్యాలయ స్థాయిలో అమలు చేయాలని ఉపకులపతులను కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు ఈ.పురుషోత్తం, ఎస్.కె.మహమూద్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, కాకతీయ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ టీ.యాదగిరిరావు, మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుసేన్, పాలమూరు విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, శాతవాహన విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ యు.ఉమేష్ కుమార్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు.

Telangana Today

# TG varsities to implement NEP 2020

## To adopt the framework for both UG and PG programmes from academic year 2026-27

CITY BUREAU
HYDERABAD

Five years after it came into force, the State universities, including Osmania University, here on Saturday unanimously resolved to implement the National Education Policy (NEP) 2020 framework for both Undergraduate and Postgraduate programmes from the academic year 2026-27.

The decision was taken during a meeting of vice-chancellors of seven universities convened by TGCHE Chairman Prof V Balakista Reddy with a view to strengthen academic quality and enable universities to derive greater benefits in accreditation and ranking systems such as NAAC, NIRF, NBA and NCrF.

The implementation is expected to enhance institutional performance in national competitive grants, attract research funding and strengthen the overall academic and research ecosystem of the universities.

Accordingly, the agreed credit framework includes a minimum of 120 credits for a three-year UG degree, 160 credits for a four-year UG degree (Honours / Honours with Research) and a minimum of 80 credits for PG programmes.

During the meeting, it was also decided to constitute a committee comprising vice-chancellors of the conventional universities to prepare comprehensive guidelines on credit structure, minor degrees, credit transfer policy, multidisciplinary programmes and the implementation of the multiple entry-multiple exit system.

The VCs approved proposals for the introduction of new UG and PG programmes in emerging and interdisciplinary areas, in line with recommendations from TGCHE and the UGC.

The TGCHE guidelines for syllabus design, credit allocation and instruction hours for theory, practicals, laboratories, internships and apprenticeships in accordance with UGC regulations were also approved.

Further, the job of holding the Common Post Graduate Entrance Test (CPGET) has been entrusted to Kakatiya University, Warangal, for the academic year 2026-27.

# డిగ్రీ, పిజిలో ఎన్ఇపి



శనివారం హైదరాబాద్‌లో న్యూస్‌లెటర్ సంచికను విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి. చిత్రంలో పలు వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్లు తదితరులు

## ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు

## కామన్‌పిజి ఎంట్రన్స్ నిర్వహణ బాధ్యత కాకతీయ వర్సిటీకి

### విసిల సమావేశంలో నిర్ణయం తీసుకున్న ఉన్నత విద్యా మండలి

**హైదరాబాద్, ప్రభాతవార్త, మార్చి 7:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న 2026-27 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ, పీజీ కోర్సుల్లో జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)-2020ని అమలు చేయాలని నిర్ణయించారు. గత ఏడాది వరకు కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)ను ఉస్మానియ యూనివర్సిటీ నిర్వహిస్తూ వస్తుండగా.. ఈ ఏడాది ఆ బాధ్యతలను కాకతీయ యూనివర్సిటీకి అప్పగించాలని శనివారం జరిగిన విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల వీసీల సమావేశం శనివారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అధ్యక్షతన వీసీల సమావేశం జరిగింది. సమావేశంలో పలునిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యకు సంబంధించిన ముఖ్యమైన విద్యా, విధాన పరమైన అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఉన్నత విద్యామండలి ఫిబ్రవరి 2026 న్యూస్‌లెటర్ సంచికను చైర్మన్ విడుదల చేశారు. ఉన్నత విద్యలో విద్యా ప్రమాణాలను మరింత బలోపేతం చేయడం, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 అమలు దిశగా సంస్కరణలు చేపట్టడంతోపాటు మండలి,విశ్వవిద్యాలయాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి అండర్ గ్రాడ్యుయేట్ (యుజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ఎన్ఈపీ- 2020 రూపకల్పనను అమలు చేయాలని తీర్మానించారు. విద్యా నాణ్యతను బలోపేతం చేయడమే కాకుండా

>>2

# TGCHE chief tells V-Cs to go for academic reforms

**The Hindu Bureau**
HYDERABAD

The Telangana Council of Higher Education hosted a meeting with Vice-Chancellors on Saturday to deliberate on key academic and policy matters concerning higher education, and urged them to strengthen academic standards and implement reforms in accordance with the National Education Policy 2020. TGCHE chairman V. Balakista Reddy said such decision was in view of strengthening academic quality and enabling universities to derive greater benefits in accreditation and rankings systems such as the National Assessment and Accreditation Council (NAAC), National Institutional Ranking Framework (NIRF), National Board of Accreditation (NBA), and the National Credit Framework. Implementing NEP 2020 is also expected to enhance institutional performance in national competitive grants, attract research funding, and strengthen the overall academic and research ecosystem of the universities, he said. Accordingly, the agreed credit framework includes a minimum of 120 credits for a 3-year undergraduate degree, 160 credits for a 4-year undergraduate degree (honours/ honours with research), and a minimum of 80 credits for post-graduate programmes.

# Telangana Universities to implement NEP 2020 from 2026-27

HYDERABAD: The Telangana Council of Higher Education (TGCHE) on Friday held an important meeting with the Vice-Chancellors of all conventional universities in the State, marking a significant step towards academic reforms and uniformity in higher education.

The meeting was convened by Prof V Balakista Reddy, Chairman, TGCHE, to deliberate on key policy and academic matters impacting universities across Telangana. The meeting was attended by Vice-Chairmen Prof. E. Purushotham and Prof. SK. Mahmood, along with Vice-Chancellors of Osmania University, Kakatiya University, Telangana University, Mahatma Gandhi University, Palamuru University, Satavahana University, and Veeranari Chakali Ilamma Women's University. Prof. Sriram Venkatesh, Secretary, TGCHE, was also present.

At the outset, the February 2026 edition of the TGCHE Newsletter was formally released. In his inaugural address, Prof. Balakista Reddy stressed the need to strengthen academic standards, improve governance, and ensure effective implementation of reforms aligned with the National Education Policy (NEP) 2020.

# ఈ పట్టా.. ఉద్యోగం పక్కా

**బీఏలో డిఫెన్స్, బీబీఏలో ట్రావెల్ టూరిజం**

**బీకాంలో ఫిన్ టెక్, ఎమ్మేలో మ్యారిటైమ్ టెక్నాలజీ**

**బీఎస్సీ, ఎమ్మెస్సీలో ఏఐ, డేటా సైన్స్**

**కొత్తగా జాబ్ గ్యారంటీ కోర్సులు**

**ఏరోస్పేస్, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు సంబంధించినవి కూడా!**

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి కోర్సులు ప్రారంభం**



హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): "పట్టాలు (డిగ్రీలు) కాదు.. ఉద్యోగాలు కావాలి. పరిశ్రమలకు సరిపడా నైపుణ్యాలు విద్యార్థులకు అందించాలి." ..విద్యాశాఖ మంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ సమీక్షల్లో నిత్యం చెప్పే మాటలివి. ఆ దిశగా పాఠ్యాంశాలు, కొత్త కోర్సులు ఉండాలని సీఎం పదే పదే అంటుంటారు. ఈ మేరకు విద్యార్థులకు యూజీ, పీజీ పట్టాలతోపాటే ఉద్యోగ నియామక పత్రం కూడా అందించడమే లక్ష్యంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి పలు కోర్సులకు రూపకల్పన చేసింది. ఇప్పటివరకు కేవలం బీఈ, బీటెక్కే పరిమితమైన ఏఐ, డేటా సైన్స్ కోర్సులను బీఎస్సీ, ఎమ్మెస్సీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. మరో నాలుగు నెలల్లో ప్రారంభం

**మిగతా 10వ పేజీలో...**

# డిగ్రీ క్రెడిట్లు 120కి కుదింపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ క్రెడిట్లను కుదించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ప్రస్తుత విద్యా సంవత్సరం(2025-26)లో మూడేళ్ల డిగ్రీకి 142 క్రెడిట్లకు సమానంగా సిలబస్‌ను తయారుచేశారు. వచ్చే విద్యా సంవత్సరం(2026-27) నుంచి దాన్ని 120కి తగ్గించాలని రెండు రోజుల క్రితం జరిగిన వైస్ ఛాన్స్‌లర్ల సమావేశంలో నిర్ణయించారు. అందుకు వీసీలతో కమిటీని నియమించినట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి సోమవారం మీడియాకు తెలిపారు. దీంతో కొంత సిలబస్‌తో పాటు అధ్యాపకులపై బోధనా భారం తగ్గుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ, పీజీలో పలు కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని విద్యామండలి నిర్ణయించగా.. దాని దరఖాస్తు గడువు ఈ నెల 23 వరకు పెంచినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థల్లో స్వయం ప్లస్ ఆన్‌లైన్ కోర్సులను అమలు చేసేందుకు ఐఐటీ మద్రాస్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు చెప్పారు.

ప్రభాత వెలుగు
మంగళవారం | హైదరాబాద్
10.03.2026
www.v6velugu.com



# ఆన్‌లైన్ కోర్సులకూ అకడమిక్ క్రెడిట్లు

**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రంలో డిజిటల్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) మరో ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం ప్లస్ ఇనిషియేటివ్‌ను రాష్ట్రంలోని యూనివర్సిటీలు, కాలేజీల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులకు, లెక్చరర్లకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆన్‌లైన్ విద్యా వనరులు అందుబాటులోకి రానున్నాయి. సోమవారం టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డికి ఐఐటీ మద్రాస్ ప్రతినిధుల మధ్య ఎంఓయూ జరిగింది.

## హయ్యర్ ఎడ్యుకేషన్‌లో 'స్వయం ప్లస్' జోరు

- ఐఐటీ మద్రాస్‌తో ఉన్నత విద్యామండలి కీలక ఒప్పందం
- డిజిటల్ విద్యను బలోపేతం చేసేందుకు కసరత్తు
- అధ్యాపకులకు శిక్షణ.. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు
- యూనివర్సిటీల వెబ్‌సైట్లలో అందుబాటులోకి కోర్సుల లింకులు

### కోర్సు చేస్తే క్రెడిట్లు

ఈ ఒప్పందం ప్రకారం సైన్స్, టెక్నాలజీ, హ్యూమానిటీస్, కామర్స్ వంటి వివిధ విభాగాల్లో ఐఐటీ మద్రాస్ అందించే స్వయం ప్లస్ ఆన్‌లైన్ కోర్సులను రాష్ట్రంలోని యూనివర్సిటీల కరికులమ్‌కు అనుసంధానం చేస్తారు. ఈ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు వారి అకడమిక్ రికార్డుల్లో క్రెడిట్లు ఇవ్వనున్నారు. దీంతో విద్యార్థులకు అదనపు నైపుణ్యాలతో పాటు అకడమిక్ ప్రయోజనం చేకూరనుంది. విద్యార్థులకే కాకుండా లెక్చరర్ల సామర్థ్యాభివృద్ధికి సైతం ఈ ఒప్పందం ప్రాధాన్యమిస్తోంది. ఆన్‌లైన్.. బ్లెండెడ్ లెర్నింగ్ (ఆఫ్‌లైన్–ఆన్‌లైన్) విధానాలపై కాలేజీ లెక్చరర్లకు ఐఐటీ మద్రాస్ సాంకేతిక సహకారంతో ప్రత్యేక శిక్షణ ఇవ్వనుండగా కౌన్సిల్ పర్యవేక్షించనున్నది.



### రీసెర్చ్.. ఇంటర్న్‌షిప్‌లు

ఆన్‌లైన్ విద్యపై సంయుక్తంగా పరిశోధనలు. డేటా విశ్లేషణలు చేపట్టాలని ఇరు సంస్థలు నిర్ణయించాయి. విద్యార్థుల అభ్యాస ధోరణులు, కోర్సుల పూర్తి శాతం, ఫలితాలపై అధ్యయనం చేయనున్నారు. దీనితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్ కార్యక్రమాల్లో ఐఐటీ మద్రాస్ మద్దతు అందించనుంది. అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు విధిగా వెబ్‌సైట్లలో స్వయం ప్లస్ లింక్ ఉంచనున్నాయి. కొత్త కోర్సులపై విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంలు, వర్క్‌షాప్‌లు నిర్వహించనుండగా, ఆన్‌లైన్ కోర్సుల క్రెడిట్లను రెగ్యులర్ డిగ్రీలకు అనుసంధానిస్తారు.

సాక్షి

# కొంగొత్తగా.. ‘ఉన్నత’ంగా!

## పది ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టనున్న ఉన్నత విద్యామండలి


**యూజీ, పీజీలో గుణాత్మక మార్పులు**

**గ్రామీణ విద్యార్థులు సైతం తేలిగ్గా పూర్తి చేయగలిగేలా..**

**మార్కెట్‌లో మెండుగా ఉపాధి అవకాశాలు... వెబ్‌సైట్‌లో కోర్సుల వివరాలు**

**సరికొత్త డిజైన్‌కు ప్రతిపాదన.. అన్ని యూనివర్సిటీల్లో కార్యాచరణకు ప్రణాళిక**

**23 వరకు సలహాలు, సూచనల స్వీకరణ.. వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమల్లోకి**



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఉన్నత విద్యా మండలి గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల స్వరూపాన్ని పూర్తిగా మార్చబోతోంది. సంప్రదాయ కోర్సులను పునర్‌నిర్మించడం, మూడు, నాలుగేళ్ల మల్టీ డిసిప్లినరీ కోర్సులను అందుబాటులోకి తీసుకురానుంది. 2026–27 విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఈపీ), వికసిత్ భారత్, నేషనల్ క్రెడిట్ పాలసీకి అనుగుణంగా వీటికి రూపకల్పన చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఇప్పటికే అవసరమైన ముసాయిదాను మండలి పంపింది. యూనివర్సిటీలు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది.

**ఇవీ కొత్త కోర్సులు**

యూజీ, పీజీలో ఉన్నత విద్యా మండలి ప్రధానంగా పది కొత్త కోర్సులు ప్రతిపాదిస్తోంది. ఇవన్నీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా తేలికగా పూర్తి చేసే కోర్సులు. మార్కెట్‌లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని మండలి అధ్యయనంలో వెల్లడైంది. ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో వీటిని నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. కోర్సులపై విద్యార్థులు, విద్యావేత్తల నుంచి సలహాలు సూచనలను ఈ నెల 23 వరకూ తీసుకుంటున్నట్టు మండలి తెలిపింది. కోర్సుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

- బీఏలో సెక్యూరిటీ, డిఫెన్స్ స్టడీస్, ల్యాండ్, అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ ఉంటాయి.
- హాస్పిటల్ నిర్వహణ, హెల్త్ మేనేజ్‌మెంట్ బీబీఏలో ఉంటాయి. ఎయిర్‌పోర్టు ఎయిర్‌లైన్, ఎయిర్ ట్రాఫిక్స్ కోర్సులతో బీబీఏ ప్రవేశ పెడుతున్నారు.
- మారిటైం టెక్నాలజీ(నౌక నిర్మాణం, నావిగేషన్, సముద్రవాణిజ్యంలో

మిగతా 2వ పేజీలో ▶

# ఈ పట్టా.. ఉద్యోగం పక్కా



(మొదటిపేజీ తరువాయి)

కానున్న 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులు అమల్లోకి రానున్నాయి. బీఏ, బీకాం, ఎంఏ, ఎంకాం, బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీబీఏ, ఎంబీఏలో ప్రస్తుతం ఉన్న కోర్సులకు అదనంగా వీటిని చేర్చారు.

**ఒకటే లక్ష్యం..**

రాష్ట్రంలోని పరిశ్రమల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర యువతకు అందించే ఉద్దేశంతో ఈ కొత్త కోర్సులకు రూపకల్పన చేశారు. సీఐఐ, ఫిక్కీ, అసోచామ్ లాంటి పారిశ్రామిక సంస్థల ప్రతినిధులను సంప్రదించి.. పరిశ్రమలకు ఎలాంటి నైపుణ్యాలున్న ఉద్యోగులు అవసరమో తెలుసుకుని తెలుసుకుని వీటిని ఖరారు చేశారు. కృత్రిమ మేధ(ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్ కోర్సులకు భారీ డిమాండ్ ఉన్నందున వీటిని మూడేళ్ల బీఎస్సీ, రెండేళ్ల ఎమ్మెస్సీలోనూ ప్రవేశపెట్టనున్నారు. అలాగే పర్యావరణ రంగ ప్రాధాన్యం పెరుగుతున్నందున బీఎస్సీ/ఎమ్మెస్సీ క్లైమేట్ సైన్స్ - ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ కోర్సు సిద్ధం చేశారు. ఇక.. బీఎస్సీ/ఎంబీఏ/ఎమ్మెస్సీలో సైబర్ సెక్యూరిటీ, బయో టెక్నాలజీ, రోబోటిక్స్ కోర్సులు ప్రవేశపెట్టారు. కరోనా సమయం నుంచి యూపీఐ చెల్లింపులు లెక్కకుమిక్కిలిగా పెరిగిన సంగతి తెలిసిందే. అలాగే, బ్యాంకింగ్‌లోనూ అనేక అవకాశాలు ఏర్పడ్డాయి. ఈ రంగాల్లో ప్రావీణ్యం సాధించేందుకు బీఎం/ఎంకాంలో ఫిన్ టెక్ కోర్సు అందుబాటులోకి రానుంది. అలాగే బీఏ, ఎమ్మేలో ఆరు కొత్త కోర్సులు సిద్ధం చేశారు. ఇందులో బీఏ/ఎంఏ మ్యారిటైమ్ టెక్నాలజీ- కామర్స్- మేనేజ్‌మెంట్, బీఏ/ఎమ్మే ల్యాండ్ అగ్రికల్చర్-రూరల్ డెవలప్‌మెంట్ ఉన్నాయి. అలాగే రాష్ట్రంలో కొత్తగా విమానాశ్రయాలు ఏర్పాటు అవుతున్నాయి. ఇప్పటికే ఉన్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోనూ కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. వీటిలో ఉద్యోగాల కోసం బీఏ/ఎంఏ ఏయిర్‌పోర్టు, ఏయిర్‌లైన్, ఏయిరోస్పేస్, ఏయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కోర్సులు సిద్ధం చేశారు. రక్షణ, పర్యాటక, ఆసుపత్రుల నిర్వహణ రంగంలో ఉన్న అపార అవకాశాల కోసం బీఏ/ఎంఏ డిఫెన్స్ సెక్యూరిటీ స్టడీస్, బీఏ/ఎంఏ ట్రావెల్-టూరిజం-హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, బీఏ/ఎంఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్-హెల్త్ మేనేజ్‌మెంట్ కోర్సులు ఉన్నాయి.

## సీఎం సూచనల మేరకే..



విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇప్పటికే ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యలో అనేక సంస్కరణలు చేసింది. అలాగే.. ఉన్నత విద్యలోనూ సీఎం ఆదేశాలకు అనుగుణంగా కొత్త కోర్సులు సిద్ధం చేశాం. ముఖ్యంగా కొత్త ఏయిర్‌పోర్టులు రానున్నందున విమానయాన రంగంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. డిఫెన్స్ ఏరోస్పేస్, టూరిజం, హాస్పిటాలిటీ రంగాల్లోనూ భారీగా అవకాశాలున్నాయి. వీటన్నింటినీ అధ్యయనం చేసి యూజీ, పీజీ కోర్సులు రూపొందించాం. కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. - ఆచార్య బాలకిష్టా రెడ్డి, అధ్యక్షుడు, తెలంగాణ ఉన్నత విద్యామండలి

# కొత్త కోర్సుల దరఖాస్తులకు గడువు 23 వరకు పెంపు

## డిగ్రీ కాలేజీలకు మరో ఛాన్స్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రైవేట్ ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సుల దరఖాస్తులకు గడువు ఈనెల 23 వరకు పెంచినట్లు తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి కొత్త యూజీ, పీజీ కోర్సుల మంజూరుతోపాటు ప్రస్తుతం ఉన్న కోర్సుల మార్పులు, మీడియం మార్పుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు ఉపాధి కల్పించేలా 11 కొత్త కోర్సులను తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి టెక్ కోర్సులతోపాటు డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, మారిటైమ్ టెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ వంటి డిఫరెంట్ కోర్సులను కూడా జాబితాలో చేర్చినట్లు వివరించారు. పీజీ స్థాయిలోనూ అడ్వాన్స్డ్ డిఫెన్స్ స్టడీస్, క్లైమేట్ సైన్స్, మెడికల్ ఇమ్యునాలజీ వంటి కొత్త కోర్సులకు కాలేజీలు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# కొత్త కోర్సుల దరఖాస్తులకు గడువు 23 వరకు పెంపు

## డిగ్రీ కాలేజీలకు మరో ఛాన్స్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రైవేట్ ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సుల దరఖాస్తులకు గడువు ఈనెల 23 వరకు పెంచినట్లు తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి కొత్త యూజీ, పీజీ కోర్సుల మంజూరుతోపాటు ప్రస్తుతం ఉన్న కోర్సుల మార్పులు, మీడియం మార్పుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు ఉపాధి కల్పించేలా 11 కొత్త కోర్సులను తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి టెక్ కోర్సులతోపాటు డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, మారిటైమ్ టెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ వంటి డిఫరెంట్ కోర్సులను కూడా జాబితాలో చేర్చినట్లు వివరించారు. పీజీ స్థాయిలోనూ అడ్వాన్స్డ్ డిఫెన్స్ స్టడీస్, క్లైమేట్ సైన్స్, మెడికల్ ఇమ్యునాలజీ వంటి కొత్త కోర్సులకు కాలేజీలు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# కొంగొత్తగా.. 'ఉన్నతోం'గా!

▶ మొదటి పేజీ తరువాయి

ఉపయోగించే ఆధునిక సాంకేతికత) కామర్స్, మేనేజ్‌మెంట్‌తో బీబీఏను తీసుకొస్తున్నారు.

- బీకాంలో ఫైనాన్స్ టెక్నాలజీ, బీఎస్సీలో డేటా సైన్స్, ఆరిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లైమేట్ సైన్స్, బయో ఇన్ఫర్మాటిక్స్ వంటివి ఉంటాయి. - కంప్యూటర్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, రోబోటిక్స్, మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్, డేటాసైన్స్ బీఎస్సీలో ఉంటాయి. ఇవే కోర్సులు దాదాపు పీజీలో కూడా ఉంటాయి.

## ఉపాధి పెంచేందుకే..



యూజీ, పీజీ కోర్సులను క్షేత్రస్థాయి విద్యార్థులకు చేరువ చేయాలన్నదే సంకల్పం. సంప్రదాయ డిగ్రీలు, సాంకేతిక విద్యా కోర్సులే కాదు... కొత్త కోర్సుల ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలున్నాయి. వీటిపై అధ్యయనం చేసిన తర్వాతే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. త్వరలోనూ ఉన్నత విద్యలో సరికొత్త మార్పు కన్పిస్తుందని ఆశిస్తున్నాం.

- ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి,
ఉన్నత విద్యా మండలి ఛైర్మన్

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# ఓయూలో 'డిజిటల్ ఉన్నత విద్య' జాతీయ సెమినార్



**నవతెలంగాణ-ఉస్మానియా యూనివర్సిటీ**

ఉస్మానియా యూనివర్సిటీలోని ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ (ఇఎమ్మార్సీ) వేదికగా "ఉన్నత విద్య పునర్నిర్మాణం: వికసిత్ భారత్ 2047 దిశగా డిజిటల్ మార్గాలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. దేశంలోని అతిపెద్ద డిజిటల్ విద్యా కంటెంట్ రిపోజిటరీ అయిన 'కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్' (సీఈసీ-న్యూఢిల్లీ), ఈఎంఆర్సీ ఉస్మానియా యూనివర్సిటీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2047 నాటికి భారతదేశాన్ని జ్ఞాన ఆధారిత సూపర్ పవర్‌గా మార్చాలనే జాతీయ దార్శనికతకు అనుగుణంగా డిజిటల్ లెర్నింగ్ ఎకోసిస్టమ్స్, మల్టీమీడియా పెడగోగి, డిజిటల్ విద్యావనరుల విస్తరణపై ఈ సెమినార్ పలువురు మేధావులు, వక్తలు ప్రసంగించారు. ప్రారంభోత్సవ ఈ సెషన్‌కు సీఈసీ డైరెక్టర్ ప్రొ.పరిక్షిత్ సింగ్ మన్హాస్ అధ్య క్షత వహించగా, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఓయూ వీసీ ప్రొ.కుమార్, ఈఎం ఆర్సీ డైరెక్టర్ పి.రఘుపతితో కలిసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. పి. రఘుపతి మాట్లాడుతూనాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో ఎడ్యుకేషనల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, 'స్వ యం ప్రభ' వంటి జాతీయ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పట్టణ-గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విద్యా అంతరాన్ని ఈఎంఆర్సీ విజయవంతంగా తొలగిస్తోందని పేర్కొన్నారు. అధ్యక్ష ప్రసంగంలో ప్రొ.పరిక్షిత్ సింగ్ మన్హాస్ ఒక కీలక ప్రకటన చేశారు. సీఈసీ ఇప్పటికే పదకొండు పూర్తి స్థాయి ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను సిద్ధం చేసిందని, వీటిని త్వరలో విశ్వవిద్యాలయాల ద్వారా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ప్రొ.కుమార్ మొలుగరం మాట్లాడుతూ విశ్వ విద్యాలయాలు సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్లోబల్ నాలెడ్జ్ ఎకానమీ డిమాండ్లను అందుకోవడానికి, పరిశోధనా సహ కారాన్ని పెంచుకోవడానికి డిజిటల్ బోధనా పద్ధతులను అవలంబించడం ఇప్పుడు ఎంతైనా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం, డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ల అనుసంధానం గురించి చర్చించారు. ప్రపంచం ఇప్పుడు 'టెక్‌పోలార్' వాస్తవికతలోకి ప్రవేశించిందని, సాం కేతిక పురోగతికి అనుగుణంగా విద్య అభివృద్ధి చెందాలని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సెమి నార్‌లో ఏఐ (కృత్రిమ మేధ), మూక్స్ మీడియా ఆధారిత బోధనపై చర్చలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా వందలాది మంది పరిశోధకులు, పలువురు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు తెలిపారు.

డబ్బులు ఉన్నాయి కానీ, పిల్లల ఫీజు బకాయిలకు డబ్బు లేదా అని ప్రశ్నించారు.



# గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా తెలంగాణ

## • ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వీ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** విద్యార్థులకు అందించేందుకు అంతర్జాతీయ అకాడమిక్ భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణను గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం ప్రతినిధి బృందం ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది. ఈ సందర్భంగా విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌తో కలిసి అంతర్జాతీయ విద్యా సహకారంపై కీలక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రొ. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో చేతులు కలపడం ద్వారా మన విద్యా ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను ఆయన వివరించారు. భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్‌గా హైదరాబాద్‌కు ఉన్న ప్రాధాన్యతను ప్రతినిధి బృందానికి వివరించారు. వెస్టర్న్ ఆస్ట్రేలియా వర్సిటీ ప్రతినిధులు నవీద్ చౌదరి (డైరెక్టర్, గ్లోబల్ గ్రోత్), హరి పద్మనాభన్ (మేనేజర్) మాట్లాడుతూ.. త్వరలోనే ఈ చర్చలను అధికారిక ఒప్పందాల దిశగా తీసుకెళ్లి, విద్యార్థులు, పరిశోధకులకు మేలు చేకూర్చేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు.

r Page 5t

Hans India

# TGCHE explores tie-up with University of Western Australia

Hans News Service
Hyderabad

THE Telangana State Council of Higher Education (TGCHE) held discussions with a delegation from the University of Western Australia (UWA) on Thursday to explore opportunities for academic and research collaboration across priority sectors.

The meeting was chaired by Professor V Balakista Reddy, Chairman of TGCHE, and Professor Sriram Venkatesh, Secretary of the Council. The UWA delegation included Nasheed Choudhary, Director of Global Growth and Advocacy, and Hari Padmanabhan, Manager of Government and Industry Relations.




During the discussions, both sides examined potential partnerships in key areas, such as aviation, agriculture, space, and critical minerals. The dialogue emphasised strengthening cooperation in research, innovation, and skill development, reflecting a shared commitment to advancing academic excellence and industry-relevant education. The meeting also highlighted Hyderabad's growing importance as a hub for science and technology. It was noted that the city has been recognised by the Office of the Principal Scientific Adviser to the Government of India as one of the emerging Science and Technology Clusters, underscoring its role as a centre for advanced research and innovation.

The UWA delegation pointed out that the university had recently signed a strategic Memorandum of Understanding (MoU) with the India Science and Technology Clusters Initiative, aimed at deepening collaboration in science, technology, and innovation between Australia and India. This agreement is expected to play a pivotal role in expanding bilateral cooperation and fostering joint initiatives.

Speaking at the meeting, Professor V Balakista Reddy assured the delegation of Telangana's full support in promoting international academic partnerships. He emphasised that Telangana is rapidly emerging as a centre for higher education, research, and innovation. He noted that global collaborations would not only enhance academic standards but also help align skill development with industry needs, thereby creating new opportunities for students and researchers.

Both sides agreed that there are extensive opportunities for mutual cooperation and decided to continue discussions to establish a framework for future partnerships. The proposed collaboration is expected to include student exchange programs, joint research projects, and stronger academia–industry linkages, enabling students and faculty to benefit from global exposure and advanced learning opportunities.

# వికసిత్ భారత్ 2047లో డిజిటల్ పరివర్తన కీలకం

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 12: వికసిత్ భారత్ 2047లో డిజిటల్ పరివర్తన అత్యంత కీలకమని పలువురు వక్తలు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసర్చ్ సెంటర్ (ఈఎంఆర్‌సీ) ఆధ్వర్యంలో కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ (సీఈసీ) సహకారంతో 'ఉన్నత విద్య పునర్నిర్మాణం : వికసిత్ భారత్ 2047 దిశగా డిజిటల్ మార్గాలు'అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. పీజీఆర్ఆర్‌సీడీఈ ఆడిటోరియంలో నిర్వహించిన సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సీఈసీ డైరెక్టర్ ప్రొఫెసర్ పరీక్షిత్ సింగ్ మన్హాస్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఈఎంఆర్‌సీ డైరెక్టర్ రఘుపతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో ఎడ్యుకేషనల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇప్పటికే 11 పూర్తి స్థాయి ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను సీఈసీ సిద్ధం చేసిందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రాంప్ట్ ఇంజినీరింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న నైపుణ్యాలపై పట్టు సాధించాలని సూచించారు.



సదస్సును జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న అతిథులు

# 2047లో డిజిటల్ పరివర్తన అత్యంత కీలకం



మన తెలంగాణ/తార్నాక : ప్రపంచం ఇప్పుడు (టెక్‌పోలార్) వాస్తవికతలోకి ప్రవేశించిందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టా రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఓయు ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్(ఈఎంఆర్‌సి),కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషన్(సిఈసి న్యూఢిల్లి) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉన్నత విద్య పునర్నిర్మాణం వికసిత్ భారత్ 2047 దిశగా డిజిటల్ మార్గాలు అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాంకేతిక పురోగతికి అనుగుణంగా విద్య అభివృద్ధి చెందాలని అభిప్రాయపడ్డారు.జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి),డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ల అనుసంధానం గురించి సదస్సులో చర్చించారు.ఉస్మానియా యునివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొ.ఎం.కుమార్,ఈఎంఆర్‌సి డైరెక్టర్ పి.రఘుపతి కార్యక్రమాన్ని ప్రారంభించగా సిఈసి డైరెక్టర్ ప్రొ.డా.పరిక్షిత్ సింగ్ మన్హాస్ అధ్యక్షత వహించారు.ఈఎంఆర్‌సి డైరెక్టర్ రఘుపతి మాట్లాడుతు నాణ్యమైన విద్యను అందరికి అందుబాటులోకి తీసుకురావడంలో ఎడ్యుకేషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.స్వయం ప్రభ వంటి జాతీయ ప్లాట్ ఫారంల ద్వారా పట్టణ గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విధ్యా అంతరాన్ని ఈఎంఆర్‌సి విజయవంతంగా తొలగిస్తోందని అన్నారు.సీఈసి డైరెక్టర్ ప్రొ.పరిక్షత్ సింగ్ మన్హాస్ మాట్లాడుతు ఇప్పటికే పదకొండు పూర్తిస్థాయి ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను సిద్ధం చేసిందని,వీటని త్వరలో విశ్వవిద్యాలయాల ద్వారా ఉచితంగా అందించనున్నట్లు తలిపారు.వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రాప్ట్ ఇంజనీరింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న నైపుణ్యాలపై పట్టు సాధించాలని,ఏఐ ఉద్యోగాలను హరిస్తుందన్న భయం అవసరం లేదని,అది కేవలం పనుల నాణ్యతను పెంచుతుందని అందుకు సాంకేతికకు అనుగుణంగా మనల్ని మనం మలుచుకోవడమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



సెమినార్‌ను ప్రారంభిస్తున్న టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, పక్కన సీఈసీ డైరెక్టర్ మానస్ తదితరులు

# ఉద్యోగాలను ఏఐ హరించదు

## ఓయూలో జాతీయ స్థాయి సెమినార్

హైదరాబాద్ సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉద్యోగాలను హరిస్తుందన్న భయం అవసరం లేదని కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ (సీఈసీ) డైరెక్టర్ పరీక్షత్ సింగ్ మానస్ అన్నారు. సాంకేతికతకు అనుగుణంగా మనల్ని మనం మలుచుకోవాలని సూచించారు. 'ఉన్నత విద్య-వికసిత్ భారత్-2047 దిశగా డిజిటల్ మార్గాలు' అంశంపై గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో ప్రారంభమైన జాతీయ సెమినార్‌లో పరీక్షత్ సింగ్ మానస్ అధ్యక్షోపన్యాసం చేశారు. సీఈసీ కన్సార్టియం ఇప్పటికే 11 పూర్తి స్థాయి ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను సిద్ధం చేసిందని, వీటిని త్వరలోనే విశ్వవిద్యాలయాల ద్వారా ఉచితంగా అందించనున్నామని పరీక్షత్ సింగ్ మానస్ వెల్లడించారు.

### 'టెక్ పోలార్' దిశగా ప్రపంచం

సెమినార్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, ప్రపంచం ఇప్పుడు 'టెక్‌పోలార్' వాస్తవికతలోకి ప్రవేశించిందని, సాంకేతిక పురోగతికి అనుగుణంగా విద్య అభివృద్ధి చెందాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ), డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ల అనుసంధానం గురించి వివరించారు. ఎడ్యుకేషన్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎంఆర్‌సీ) డైరెక్టర్ రఘుపతి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో ఎడ్యుకేషనల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఓయూ వీసీ కుమార్ మొలుగరం మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే విశ్వవిద్యాలయాలు సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకోవాలని అన్నారు.

# కొత్త ఉపాధి కోర్సులకు గ్రీన్‌సిగ్నల్

- ఈఏపీసెట్‌తో సంబంధం లేకుండా ప్రవేశాలు
- డిఫెన్స్ సెక్యూరిటీ, పొలిటికల్ సైన్స్ కాంబినేషన్‌లో కోర్సులు
- బీబీఏలో ఏవియేషన్ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులకు శ్రీకారం
- బీఎస్సీలో మల్టీమీడియా, యానిమేషన్, ఫుడ్ సైన్స్, న్యూట్రీ-షియన్ కోర్సులు
- ఈ సంవత్సరం నుంచే అందుబాటులోకి నూతన కోర్సులు
- కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్ ,ఆంధ్రప్రభ ముఖ్య ప్రతినిధి:** వ్యవసాయ విద్యలో సరికొత్త కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థుల కలల్ని సాకారం చేసేందుకు తెలంగాణ ఉన్నత విద్యామండలి రంగంలోకి దిగింది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే బీఏలో అగ్రికల్చర్, గ్రామీణాభివృద్ధి కాంబినేషన్‌తో కొత్త కోర్సులను పరిచయం చేసేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని ఏడు సాంప్రదాయ విశ్వవిద్యాలయాల వీసీలతో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి నిర్వహించిన సమావేశంలో ఉపాధికి అవకాశం ఉన్న డిగ్రీ, పీజీ కోర్సులను ప్రవేశ పెట్టాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇప్పటిదాకా బీఏలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి డిమాండ్ లేని కోర్సులను నిర్వహిస్తున్నాయి. సగానికి పైగా కళాశాలల్లో ఈ కోర్సుల్లో ప్రవేశాలు జరగని పరిస్థితి ప్రస్తుతం ఉన్నది. బీఏ, బీకాం వంటి పాత తరం కోర్సులను రద్దు చేయకుండా ఆ కోర్సులకు జీవం పోయాలన్న పట్టుదలతో ఉన్న విద్యా మండలి ఆయా రంగాల నిష్ణాతులు, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగానికి సంబంధించిన ప్రముఖులతో వరుస సమావేశాలు, చర్చా గోష్టులు నిర్వహించి దేశంలో మరెక్కడా లేనివిధంగా ఉపాధికి అవకాశమున్న కోర్సుల రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ విద్యా సంవత్సరం నుంచే మొదలు పెట్టాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతోంది. అగ్రికల్చర్ కోర్సుల్లో చేరేందుకు నాలుగైదు వేల మంది తెలంగాణ విద్యార్థులు ఏటా మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్తున్నారని అక్కడ ప్రయివేట్, డీమ్డ్ టు బీ యూనివర్సిటీల్లో చేరుతున్న గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ విద్యార్థులకు అత్యుత్తమంగా ఉపాధికి అవకాశం ఉన్న కోర్సులను ప్రవేశపెట్టి ఇక్కడే వారు చదువుకునేలా చేయాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి అంతిమ నిర్ణయానికి వచ్చి ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసింది.




## కాంబినేషన్ కోర్సులకు శ్రీకారం

బీఏలో కొత్తగా డిఫెన్స్, సెక్యూరిటీ, పొలిటికల్ సైన్స్, బీకాంలో ఫైనాన్స్ టెక్నాలజీ, బిజినెస్ అనలిటిక్స్, ఇంటర్నేషనల్ అకౌంట్స్, ఫైనాన్స్, డిజిటల్ మార్కెటింగ్ కోర్సులను ఉన్నత విద్యామండలి ప్రారంభించనుంది.

బీబీఏలో ఏవియేషన్ మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులతో పాటు బీఎస్సీలో బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, జెనెటిక్స్, బాటనీ, మైక్రోబయాలజీ, జువాలజీ, బయోకెమిస్ట్రీ, కెమిస్ట్రీ, న్యూట్రీషన్, ఫుడ్ సైన్స్.. ఏవైనా మూడు కాంబినేషన్లతో కోర్సులను ప్రారంభించవచ్చని ఉన్నత విద్యామండలి తెలిపింది. అలాగే, బీఎస్సీలో ఫుడ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, డేటా సైన్స్.. ఏవైనా మూడు కాంబినేషన్లతో కోర్సులను ప్రారంభించవచ్చు. ఎంఏలో ఏవియేషన్ మేనేజ్‌మెంట్, డిఫెన్స్ సెక్యూరిటీ స్టడీస్ కోర్సులను ప్రారంభించనుంది. బీబీఏ, బీకాంలో రిటైల్ ఆపరేషన్స్, లాజిస్టిక్స్, ఈ-కామర్స్ ఆపరేషన్స్, హెల్త్ మేనేజ్‌మెంట్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, బీకాంలో హ్యూమన్ రిసోర్స్ ఆపరేషన్స్, ఫార్మాస్యూటికల్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ, డిజిటల్ మార్కెటింగ్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్ కోర్సులను తీసుకురానున్నది.



## సీఎం రేవంత్ ఆదేశాలతోనే..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలు, చేసిన సూచనలతో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిగా మార్చి ఉపాధికి యోగ్యమైన కోర్సులను ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ లోని అన్ని సాంప్రదాయ విశ్వవిద్యాలయాల వీసీలతో చర్చించి కొత్త కోర్సులకు రూపకల్పన చేశాం. ఈ విద్యా సంవత్సరం నుంచే కొత్త కోర్సులను ప్రారంభించేందుకు కళాశాలల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు డిగ్రీ పట్టా చేతపట్టుకుని నేరుగా ఉద్యోగంలో చేర్పించే బాధ్యతను కూడా ఉన్నత విద్యామండలి తీసుకుంటుంది. డిఫెన్స్, బ్యాంకింగ్, ఏవియేషన్, ఫైనాన్స్ రంగాల్లో వేల కొద్ది ఉద్యోగాలున్నా.. అర్హులైన వారు లేరు. అందుకే ఈ కొత్త కోర్సులు తీసుకొస్తున్నాం.

**- బాలకిష్టారెడ్డి, చైర్మన్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి**



జాతీయ సదస్సు సావనీర్‌ను విడుదల చేస్తున్న వి.బాలకిష్టా రెడ్డి తదితరులు

# మెరుగైన ఉపాధి

- జాబ్ అవకాశాలు కల్పించేలా ఉన్నత విద్య
- ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి

**దిశ, తెలంగాణ బ్యూరో:**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి నాణ్యమైన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విద్యను ఉన్నత విద్యా సంస్థలు అందించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి తెలిపారు. విద్యార్థుల కెరియర్ అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలలో పలు నైపుణ్య, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తన అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. ఇ-కామర్స్, మొబైల్ కామర్స్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వంటి సాంకేతిక పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపార పద్ధతులను, వినియోగదారుల ఆలోచనా విధానాలను మారుస్తున్నాయన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉన్నత విద్యా సంస్థలు నాణ్యమైన, ఉపాధి ఆధారిత విద్యను అందించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్య ఆధారిత, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామన్నారు. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. సాంకేతిక అభివృద్ధి నేపథ్యంలో ఆర్థిక అవకాశాలను పెంపొందించడానికి విద్యా బోధనలో సరికొత్త వ్యూహాలను పునరాలోచించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పరంగా దేశంలోనే తెలంగాణ అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (కోజికోడ్) డీన్ (ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్) ప్రొఫెసర్ సుదర్శన్ కుంట్లూరు, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ డీన్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఇ.ఆనంద్ పవార్, డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్స్, డైరెక్టర్ ప్రొఫెసర్ జి.పుష్ప చక్రపాణి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి పాల్గొన్నారు.

ABN
ఆంధ్రజ్యోతి

# ఉపాధి అవకాశాల విద్య అవసరం

- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి
- 'సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తన'పై జాతీయ సదస్సు




సావనీర్‌ను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి, ప్రభుత్వ ప్రత్యేకప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించే విద్యను ఉన్నత విద్యా సంస్థలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కెరియర్ అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పలు నైపుణ్య, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కామర్స్ బిజినెస్ మెనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో "సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తన " అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని ప్రొ.వి.బాలకిష్టారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా ఉందన్నారు. హైదరాబాద్ ప్రధాన ఆర్థిక , ఆవిష్కరణ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నామన్నారు. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ అంబే ద్కర్ జయంతి ఏప్రిల్ 14న విశ్వవిద్యాలయం "డిజిటల్ సాధికారత" దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (కోజికోడ్)డీన్ ప్రొఫెసర్ సుదర్శన్ కుంట్లూరు కీలకోపన్యాసం చేస్తూ పోటీతత్వం, సామాజిక బాధ్యతను కొనసాగించడానికి సుస్థిర- ఆధారిత పరివర్తన వ్యూహాలను అవలంభించాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సు సావనీర్‌ను విడుదల చేశారు. జాతీయ సదస్సు లక్ష్యాలను కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఫ్యాల్టీ డీన్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ ఆనంద్ పవార్ వివరించారు.

14/03/2026 | Hyderabad | Page : 6
Source : https://epaper.andhrajyothy.com

ABN
ఆంధ్రజ్యోతి

# ఉపాధి అవకాశాల విద్య అవసరం

- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి
- 'సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తన'పై జాతీయ సదస్సు



సావనీర్‌ను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి, ప్రభుత్వ ప్రత్యేకప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించే విద్యను ఉన్నత విద్యా సంస్థలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కెరియర్ అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పలు నైపుణ్య, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కామర్స్ బిజినెస్ మెనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో "సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తన " అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని ప్రొ.వి.బాలకిష్టారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా ఉందన్నారు. హైదరాబాద్ ప్రదాన ఆర్థిక , ఆవిష్కరణ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నామన్నారు. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ అంబే డ్కర్ జయంతి ఏప్రిల్ 14న విశ్వవిద్యాలయం "డిజిటల్ సాధికారత" దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (కోజికోడ్)డీన్ ప్రొఫెసర్ సుదర్శన్ కుంట్లూరు కీలకోపన్యాసం చేస్తూ పోటీతత్వం, సామాజిక బాధ్యతను కొనసాగించడానికి సుస్థిర- ఆధారిత పరివర్తన వ్యూహాలను అవలంభించాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సు సావనీర్‌ను విడుదల చేశారు. జాతీయ సదస్సు లక్ష్యాలను కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ డీన్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ ఆనంద్ పవార్ వివరించారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

- ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

తెలంగాణ బ్యూరో, స్వేచ్ఛ :




ఉన్నత విద్యా సంస్థలు నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వీ బాలకిష్టా రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కెరియర్ అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలలో పలు నైపుణ్య, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తన' అనే అంశంపై రెండ్రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. ఈ కామర్స్, మొబైల్ కామర్స్, డిజిటల్ ప్లాట్ ఫాంల వంటి సాంకేతిక పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపార పద్ధతులను, వినియోగదారుల ఆలోచనా విధానాలను మారుస్తున్నాయన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ దశలు ఇప్పుడు డిజిటలైజేషన్, కొవిడ్ మహమ్మారి తరువాత పరిస్థితులు ఆర్థిక వ్యవస్థలో కొత్త శకానికి దారితీసిందని వివరించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉన్నత విద్యా సంస్థలు నాణ్యమైన, ఉపాధి ఆధారిత విద్యను అందించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలలో నైపుణ్య ఆధారిత, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామని ఆయన వివరించారు.

**దేశంలోనే తెలంగాణ అగ్రగామి**

తలసరి ఆదాయం పరంగా దేశంలోనే తెలంగాణ అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్నదని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. గ్రామీణ ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కృషి చేస్తున్నదన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా మారడానికి వీలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా సాధికారపరచడంపై దృష్టి సారిస్తున్నదని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత భారత్ నిర్మించాలనే ప్రధాని మోదీ జాతీయ దార్శనికతను ప్రస్తావిస్తూ భారతదేశం 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించే దిశగా తెలంగాణ ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని పేర్కొన్నారు.

**విద్యా బోధనలో సరికొత్త వ్యూహాలను పునరాలోచించుకోవాలి**

అంబేద్కర్ వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త మాత్రమే కాదని సమ్మిళితమైన, సమానమైన ఆర్థిక వ్యవస్థను ఊహించిన ప్రముఖ ఆర్థికవేత్త అని అభివర్ణించారు. సాంకేతిక అభివృద్ధి నేపథ్యంలో ఆర్థిక అవకాశాలు పెంపొందించడానికి విద్యా బోధనలో సరికొత్త వ్యూహాలను పునరాలోచించుకోవాలని సూచించారు. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న విశ్వవిద్యాలయం 'డిజిటల్ సాధికారత' దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. విశ్వవిద్యాలయంలో ప్రతి సంవత్సరం దాదాపు 1.20 లక్షలకు పైగా విద్యార్థులు చేరుతున్నారన్నారు. ఉపాధి ఆధారిత పాఠ్యాంశాల రూపకల్పన, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను యూనివర్సిటీ అందిస్తోందని వివరించారు. తమ విద్యార్థులను కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగులుగా చూడాలనే లక్ష్యంతో టీసీఎస్ లాంటి దిగ్గజ సంస్థలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

# నాణ్యమైన ఉపాధి విద్య అవసరమే : ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. వి. బాలకృష్ణారెడ్డి

- తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రగామి : ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రం
- ఏప్రిల్ 14న 'డిజిటల్ సాధికారత' దినోత్సవం : వీ.సీ ప్రొ. ఘంటా చక్రపాణి




హైదరాబాద్, మనం ప్రతినిధి : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి నాణ్యమైన, సమ్మిళిత విద్యను, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విద్యను ఉన్నత విద్యా సంస్థలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. వి. బాలకిష్టా రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కెరియర్ అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలలో పలు నైపుణ్య, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తనఅనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సేమినార్‌కి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. ఇ-కామర్స్, మొబైల్ కామర్స్, డిజిటల్ ప్లాట్ఫారమ్లు వంటి సాంకేతిక పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపార పద్ధతులను, వినియోగదారుల ఆలోచనా విధానాలను మారుస్తున్నాయన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ దశలు ఇప్పుడు డిజిటలైజేషన్, కోవిడ్ మహమ్మారి తరువాత పరిస్థితులు ఆర్థిక వ్యవస్థలో కొత్త శకానికి దారితీసిందని వివరించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉన్నత విద్యా సంస్థలు నాణ్యమైన, ఉపాధి ఆధారిత విద్యను అందించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలలో నైపుణ్య ఆధారిత, ఉపాధి ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామని ఆయన అన్నారు. అంతకుముందు వీ.సీ ఘంటా చక్రపాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ... డా. బీ.ఆర్. అంబేద్కర్ సామాజిక సంస్కర్త మాత్రమే కాదని సమ్మిళితమైన, సమానమైన ఆర్థిక వ్యవస్థను ఊహించిన ప్రముఖ ఆర్థికవేత్త అని అభివర్ణించారు. సాంకేతిక అభివృద్ధి నేపథ్యంలో ఆర్థిక అవకాశాలకు పెంపొందించడానికి విద్యా బోధనలో సరికొత్త వ్యూహాలను పునరాలోచించుకోవాలన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న విశ్వవిద్యాలయం 'డిజిటల్ సాధికారత' దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జయేష్ రంజన్, ఐఏఎస్, మాట్లాడుతూ... తలసరి ఆదాయం పరంగా దేశంలోనే తెలంగాణ అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా ఉందని, గ్రామీణ ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలు 'కోటీశ్వరులు'గా మారడానికి వీలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా సాధికారపరచడంపై దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.

2047 నాటికి 'వికసిత భారత్' నిర్మించాలనే నరేంద్ర మోడీ జాతీయ దార్శనికతను ప్రస్తావిస్తూ భారతదేశం 2047 నాటికి ముప్పై ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకుందని, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించే దిశగా తెలంగాణ ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని పేర్కొన్నారు. హైదరాబాద్ను ప్రధాన ఆర్థిక, ఆవిష్కరణ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు, ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. 2047 నాటికి కార్బన్ ఉద్గార రహిత రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను పెంచేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (కోజికోడ్) డీన్ (ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్) ప్రొఫెసర్ సుదర్శన్ కుంట్లూరు సదస్సులో కీలకోపన్యాసం చేస్తూ పోటీతత్వం, సామాజిక బాధ్యతను కొనసాగించడానికి సుస్థిర-ఆధారిత పరివర్తన వ్యూహాలను అవలంబించాలని సూచించారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, బిజినెస్ రెస్పాన్సిబిలిటీ అండ్ సస్టైనబిలిటీ రిపోర్టింగ్, ఎన్విరాన్మెంటల్, సోషల్ గవర్నెన్స్ ఫ్రేమ్ వర్క్‌తో సహా అనేక అంశాలను వివరించారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ప్లాట్ఫారమ్ లు పోషిస్తున్న పాత్రను వివరించారు. వనరులను తగ్గించడం, పునర్ వినియోగం, రీసైక్లింగ్ చేయడంపై దృష్టి సారించాలని యువ పరిశోధకులకు సూచించారు. సమస్యలను, సవాళ్లను పరిష్కరించడానికి ఇండస్ట్రీ, ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేస్తూ, ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు మారాలని సూచించారు.

సాక్షి

# ఉపాధి ఆధారిత విద్య అవసరం




హాజరైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి తదితరులు

**ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి**

**బంజారాహిల్స్:** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి నాణ్యమైన, సమ్మిళిత విద్యను, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విద్యను ఉన్నత విద్యా సంస్థలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కెరీర్ అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పలు నైపుణ్య ఆధారిత కోర్సులు ప్రవేశపెట్టామని తెలిపారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధికి వ్యాపార పరివర్తన' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. ఈ–కామర్స్, మొబైల్ కామర్స్, డిజిటల్ ప్లాట్‌ఫాం వంటి సాంకేతిక పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపార పద్ధతులు, వినియోగదారుల ఆలోచనా విధానాలను మారుస్తున్నాయన్నారు. వాటికి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉన్నత విద్యా సంస్థలు నాణ్యమైన, ఉపాధి ఆధారిత విద్యను అందించాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న విశ్వవిద్యాలయంలో 'డిజిటల్ సాధికారత' దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 'సమత' వంటి కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ మాట్లాడుతూ... తలసరి ఆదాయంపరంగా దేశంలోనే తెలంగాణ అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా ఉందని, గ్రామీణ ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ సుదర్శన్ కుంట్లూరు, సెమినార్ డైరెక్టర్ ఆనంద్ పవార్, కో డైరెక్టర్ రబీంద్రనాథ్ సోలమన్, అకడమిక్ డైరెక్టర్ పుష్పాచక్రపాణి, రిజిస్ట్రార్ ఎల్వీకే రెడ్డి, వైఎస్ కిరణ్మయి, రాధాకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ బర్ల, వడ్డాణం శ్రీనివాస్, పల్లవి కాబ్డే, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి లక్ష్యంగా
# డిగ్రీ, పీజీల్లో 39 కొత్త కోర్సులు

**టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి వెల్లడి**

హైదరాబాద్, వెలుగు: రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా 39 కొత్త కోర్సులను రూపొందించామని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కలలను నిజం చేసేలా విజన్ 2047 లక్ష్యంతో వచ్చే కొత్త విద్యాసంవత్సరం నుంచే కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మంగళవారం టీ సాట్ నెట్ వేదికపై యూజీ, పీజీ కోర్సుల్లో కొత్త, ఎమర్జింగ్ కోర్సులపై అవగాహన కల్పించారు. డిగ్రీ స్టూడెంట్ల కోసం19 కోర్సులు, పీజీ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను ఆచరణలోకి తీసుకురాబోతున్నామన్నారు. వీటితో పాటు చదువుకుంటూనే పని నేర్చుకునేలా అప్రెంటిస్‌షిప్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్స్ కింద మరో 10 కోర్సులను ప్రవేశపెడుతున్నట్టు స్పష్టం చేశారు. 2030 నాటికి పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో తెలంగాణలోని వివిధ రంగాల్లో రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశముందని, దీని ద్వారా దాదాపు 20 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయని అంచనా వేశారు. ఆ ఉద్యోగాలను అందిపుచ్చుకునేలా మన యువతను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఉద్దేశమని చైర్మన్ పేర్కొన్నారు.



**నైపుణ్యం లేని చదువు వ్యర్థం:**
ఉన్నత చదువులు ఎన్ని చదివినా, చేతిలో నైపుణ్యం లేకపోతే ప్రయోజనం ఉండదని మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం స్పష్టం చేశారు. మరో వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్కే మహమూద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా వర్సిటీలకు దిశానిర్దేశం చేస్తున్నామని తెలిపారు.కొత్త కోర్సులను ప్రారంభించే కళాశాలలు తప్పనిసరిగా అత్యాధునిక ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మండలి సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ సూచించారు. నాణ్యమైన బోధన, పరిశోధనలపై కౌన్సిల్ నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు.

# జులై నాటికి కొత్త కోర్సుల సిలబస్: బాలకిష్టారెడ్డి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం(2026-27) నుంచి డిగ్రీ, పీజీలలో 39 నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నామని, అందుకు సంబంధించి జూన్-జులై నాటికి సిలబస్‌ను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు. నూతన కోర్సులపై విద్యార్థులు, అధ్యాపకులతో మంగళవారం టీశాట్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఆయన మాట్లాడారు. అధ్యాపకులు అడిగిన సందేహాలకు ఆయన సమాధానమిచ్చారు. డిగ్రీలో మూడు సబ్జెక్టులు కాకుండా ఏపీ తరహాలో సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానం తీసుకురావాలని ఫోన్ ద్వారా ఒకరు కోరగా... ఆ విధానంపై సీఎం రేవంత్‌రెడ్డి నుంచి కూడా ఆదేశాలున్నాయని, అధ్యయనం చేస్తున్నామని చెప్పారు.


**యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి సంస్థ**

**సంక్షిప్త టెండరు ప్రకటన**

దివ్యసన్నిధి కాటేజీలు, యాదగిరిగుట్ట వద్ద విఆర్ఎఫ్ ఎయిర్ కండిషనర్ల సమగ్ర నిర్వహణ కొరకు అర్హులైన విఆర్ఎఫ్ ఎయిర్ కండిషనింగ్ మెయింటెనెన్స్ డీలర్ల నుంచి 25.03.2026 మ.3.00గం.లోగా టెండరులను యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి సంస్థ కోరుతున్నది. వివరాలకు వెబ్‌సైట్ **www.ytda.in** ను చూడవచ్చును.

సం/- వైస్ ఛైర్మన్ &
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

DIPR R.O. No.17155-PP/CL/ADVT/1/2025-26 Dt.17.03.2026


## ఇంటర్ స్పాట్ గౌరవ వేతనం పెంపు

ఇంటర్ ప్రాక్టికల్స్, రాత పరీక్షలతోపాటు జవాబు పత్రాల మూల్యాంకనంలో పాల్గొనే ఉద్యోగులకు గౌరవ వేతనాలను 25% ఇంటర్‌బోర్డు పెంచింది. బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉపాధి కల్పనే లక్ష్యంగా 39 ప్రత్యేక కోర్సులు

## ▸▸ టీసాట్ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్

హైదరాబాద్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా యూజీ, పీజీ స్థాయిలో 39 కోర్సులకు రూపకల్పన చేశామని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. 'యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమర్జింగ్ ఏరియాస్' అంశంపై మంగళవారం టి-సాట్ వేదికగా నిర్వహించిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అండర్ గ్రాడ్యుయేట్‌లో 19, పోస్టు గ్రాడ్యుయేట్‌లో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తేబోతున్నామని, ఏఈడీపీ(అప్రెంటీస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్స్)లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతున్నామన్నారు. 2030నాటికి తెలంగాణలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, వాటి కోసం యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని వివరించారు.

# విద్యా రంగంలో విప్లవం

- 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా 39 నూతన కోర్సులు
- ఐఐటీ మద్రాస్ సహకారంతో ఏఐ ట్యూటర్లు
- జూన్ నాటికి సిలబస్ రూపకల్పన, ఫ్యాకల్టీ ట్రైనింగ్ పూర్తి చేయాలని లక్ష్యం
- ఇండస్ట్రీ అకాడమియా అనుసంధానికి ప్రాధాన్యత




**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలను చేరువ చేసేందుకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి నడుం బిగించింది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ) విద్యార్థుల కోసం 39 నూతన జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ప్రకటించారు. మంగళవారం టీశాట్ ద్వారా నిర్వహించిన ప్రత్యక్ష ప్రసార అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ 2047లో భాగంగా, నిరుద్యోగితను రూపుమాపడమే ధ్యేయంగా ఈ కోర్సులను రూపొందించినట్లు చైర్మన్ తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్యంగా మ్యారిటైమ్ రంగంలోనే రూ 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నూతన విద్యా విధానం ద్వారా సుమారు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్, మ్యారిటైమ్, ఫిన్‌టెక్, క్లైమేట్ సైన్స్, లైఫ్ సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ వంటి రంగాలకు ప్రాధాన్యతనిచ్చారు. జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు.

హైదరాబాద్‌ను ఫార్మా, ఏరోస్పేస్ మరియు లైఫ్ సైన్సెస్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో ఈ కోర్సులు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇండస్ట్రీ-అకాడమియా అనుసంధానానికి ప్రాధాన్యత ఇస్తూ, వివిధ పరిశ్రమలతో ఎంఓ యులు కుదుర్చుకున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు ప్రాక్టికల్ లెర్నింగ్, ఇంటర్న్‌షిప్‌లు, ఫీల్డ్ వర్క్, ఇండస్ట్రీ ప్రాజెక్టులను తప్పనిసరిగా అమలు చేసి, వాటికి క్రెడిట్ సిస్టమ్‌ను అనుసంధానం చేయనున్నారు.

## ఫ్లెక్సిబుల్ లెర్నింగ్ అండ్ క్రెడిట్ సిస్టమ్

ఫ్లెక్సిబుల్ అకాడమిక్ పాత్‌వేస్ ద్వారా ఒక సంవత్సరం పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్, రెండు సంవత్సరాలకు డిప్లొమా, మూడు సంవత్సరాలకు డిగ్రీ, నాలుగు సంవత్సరాలకు ఆనర్స్ డిగ్రీ అందించే విధానం అమలు చేయబడుతోంది. అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ) ద్వారా విద్యార్థులు తమ క్రెడిట్లను భద్రపరుచుకుని, అవసరమైనప్పుడు చదువును కొనసాగించే అవకాశం కల్పించబడుతుంది. గ్రామీణ విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ల్యాండ్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్మెంట్ వంటి ప్రత్యేక కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నారు. అలాగే పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు క్లైమేట్ సైన్స్, ఎన్విరాన్మెంటల్ స్టడీస్ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నూతన కోర్సుల అమలుకు సంబంధించి వచ్చే నాలుగు నెలల్లో స్టేక్ హోల్డర్స్ నుండి సూచనలు సేకరించి, జూన్-జూలై 2026 నాటికి సిలబస్ రూపకల్పన, ఫ్యాకల్టీ ట్రైనింగ్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్.కే. మహ్మద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. సామాజిక శాస్త్రాలు, సైన్స్, మల్టీడిసిప్లినరీ కోర్సుల ప్రాముఖ్యతపై వారు వివరణ ఇచ్చారు.



## ఏఐ ట్యూటర్లతో 24/7 అకాడమిక్ సపోర్ట్

సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భాగంగా ఐఐటీ మద్రాస్ సహకారంతో ఏఐ ట్యూటర్లను ప్రవేశపెడుతున్నారు. ఇవి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ (ద్విభాషా)లో సందేహాలను నివృత్తి చేస్తాయి. డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా విద్యార్థులు ఎప్పుడైనా, ఎక్కడైనా చదువుకునే వెసులుబాటు కలుగుతుంది.

# విద్యా రంగంలో విప్లవం

- 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా 39 నూతన కోర్సులు
- ఐఐటీ మద్రాస్ సహకారంతో ఏఐ ట్యూటర్లు
- జూన్ నాటికి సిలబస్ రూపకల్పన, ఫ్యాకల్టీ ట్రైనింగ్ పూర్తి చేయాలని లక్ష్యం
- ఇండస్ట్రీ అకాడమియా అనుసంధానికి ప్రాధాన్యత




**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలను చేరువ చేసేందుకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి నడుం బిగించింది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ) విద్యార్థుల కోసం 39 నూతన జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ప్రకటించారు. మంగళ వారం టీశాట్ ద్వారా నిర్వహించిన ప్రత్యక్ష ప్రసార అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ 2047లో భాగంగా, నిరుద్యోగితను రూపుమాపడమే ధ్యేయంగా ఈ కోర్సులను రూపొందించినట్లు చైర్మన్ తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్యంగా మ్యారిటైమ్ రంగంలోనే రూ 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నూతన విద్యా విధానం ద్వారా సుమారు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్, మ్యారిటైమ్, ఫిన్‌టెక్, క్లైమేట్ సైన్స్, లైఫ్ సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ వంటి రంగాలకు ప్రాధాన్యతని చ్చారు. జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెడుతు న్నామని తెలిపారు.

హైదరాబాద్‌ను ఫార్మా, ఏరోస్పేస్ మరియు లైఫ్ సైన్సెస్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో ఈ కోర్సులు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇండస్ట్రీ-అకాడమియా అనుసంధానానికి ప్రాధాన్యత ఇస్తూ, వివిధ పరిశ్రమలతో ఎంఓ యులు కుదుర్చుకు న్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు ప్రాక్టికల్ లెర్నింగ్, ఇంటర్న్‌షిప్‌లు, ఫీల్డ్ వర్క్, ఇండస్ట్రీ ప్రాజెక్ట్‌లను తప్పనిసరిగా అమలు చేసి, వాటికి క్రెడిట్ సిస్టమ్‌ను అనుసంధానం చేయనున్నారు.

## ఫ్లెక్సిబుల్ లెర్నింగ్ అండ్ క్రెడిట్ సిస్టమ్

ఫ్లెక్సిబుల్ అకాడమిక్ పాత్‌వేస్ ద్వారా ఒక సంవత్సరం పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్, రెండు సంవత్సరాలకు డిప్లొమా, మూడు సంవత్సరాలకు డిగ్రీ, నాలుగు సంవత్సరాలకు ఆనర్స్ డిగ్రీ అందించే విధానం అమలు చేయబడుతోంది. అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ) ద్వారా విద్యార్థులు తమ క్రెడిట్లను భద్రపరుచుకుని, అవసరమైనప్పుడు చదువును కొన సాగించే అవకాశం కల్పించబడుతుంది. గ్రామీణ విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ల్యాండ్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్మెంట్ వంటి ప్రత్యేక కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నారు. అలాగే పర్యా వరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు క్లైమేట్ సైన్స్, ఎన్వి రాన్మెంటల్ స్టడీస్ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నూతన కోర్సుల అమలుకు సంబంధించి వచ్చే నాలుగు నెలల్లో స్టేక్ హోల్డర్స్ నుండి సూచనలు సేకరించి, జూన్-జూలై 2026 నాటికి సిలబస్ రూప కల్పన, ఫ్యాకల్టీ ట్రైనింగ్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్.కే. మహ్మూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. సామాజిక శాస్త్రాలు, సైన్స్, మల్టీడిసిప్లినరీ కోర్సుల ప్రాముఖ్యతపై వారు వివరణ ఇచ్చారు.



## ఏఐ ట్యూటర్లతో 24/7 అకాడమిక్ సపోర్ట్

సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భాగంగా ఐఐటీ మద్రాస్ సహకారంతో ఏఐ ట్యూటర్లను ప్రవేశపెడుతున్నారు. ఇవి విద్యార్థు లకు తెలుగు, ఇంగ్లీష్ (ద్విభాషా)లో సందేహాల ను నివృత్తి చేస్తాయి. డిజిటల్ లెర్నింగ్ మాడ్యూ ల్స్ ద్వారా విద్యార్థులు ఎప్పుడైనా, ఎక్కడైనా చదువుకునే వెసులుబాటు కలుగుతుంది.

పత్రిక ప్రకటన | 17.03.2026

T-SAT

# తెలంగాణ యువతకు ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులు



సీఈవో
బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి

- యూజీ అండ్ పీజీ విద్యార్థుల కోసం 39 స్పెషల్ కోర్సులు
- విజన్ 2047 లక్ష్యంగా కార్యాచరణ
- టి-సాట్ లైవ్ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

## టి-సాట్, సాఫ్ట్‌నెట్

తెలంగాణ యువత కోసం ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 'యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస్' అనే అంశంపై మంగళవారం టి-సాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తాము ప్రతిపాదించే కొత్త కోర్సులకు సంబంధించిన వివరాలు తమ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో వివరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కలలను నిజం చేసేందుకు తెలంగాణలోని అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం సుమారు 39 కోర్సులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్ లో భాగమైన 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కొత్త కోర్సులను రూపొందించామన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 19 కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తేబోతున్నామని, ఏఈడీపీ (అప్రెంటిస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్స్) లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతున్నామని స్పష్టం చేశారు. 2030 సంవత్సరానికీ మూడు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి పబ్లిక్ అండ్ ప్రయివేటు భాగస్వామ్యంతో తెలంగాణాలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, ఆ ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఉన్నత విద్యామండలి పనిచేస్తుందని బాలకిష్టారెడ్డి వివరించారు. కళాశాలల్లో క్యాలిటీ టీచింగ్, మానిటరింగ్, అకడమిక్ పార్టిసిపేషన్, రీసెర్చ్ తదితర అంశాలను తప్పనిసరిగా పాటించాలని చైర్మన్ సూచించారు. వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ వంటి ప్రత్యేక కోర్సులలో విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించే ప్రయత్నంలో భాగంగా యూనివర్సిటీలకు, ఆయా కళాశాలకు తగిన సలహాలు-సూచనలు అందిస్తున్నామన్నారు. మండలి మరో వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు కోర్సు పూర్తి చేయడంతో పాటు నైపుణ్యం తప్పని సరిగా ఉండాలని సూచించారు. ఎన్ని ఉన్నత చదువులు చదివినా నైపుణ్యం లేని చదువువల్ల ప్రయోజనం, ఉపాధి రెండూ ఉండవన్నారు. కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ యూనివర్సిటీ లేదా కళాశాల తాము నిర్వహించే కోర్సులకు సంబంధించి ఖచ్చితంగా ల్యాబ్స్ నిర్వహించాలని సూచించారు. కొత్త కోర్సులు ప్రారంభించి వదిలివేయడమే కాకుండా వాటిపై తప్పని సరిగా తమ వైపు నుండి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

– జారీ చేసినవారు
**టి-సాట్ నెట్వర్క్**

# చరిత్ర పరిశోధనలు నవ సమాజానికి అందించే యత్నం



**నారాయణగూడ, న్యూస్‌టుడే:** చరిత్రకారులు కొత్త ఆలోచనలతో, నూతన ఆవిష్కరణలతో, చరిత్ర పరిశోధనలను నవ సమాజానికి అందించే ప్రయత్నం చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు **వి.బాలకిష్టారెడ్డి** సూచించారు. సోమవారం తెలుగు విశ్వవిద్యాలయంలోని చరిత్ర, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో 'రసఝరి' విద్యాత్మక కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ, రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖల సౌజన్యంతో 'ప్రతిధ్వనించే గతం: సమాజాన్ని తీర్చిదిద్దే చరిత్ర, వారసత్వం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఆచార్య బాలకిష్టారెడ్డి ప్రసంగించారు. డా. వనజా ఉదయ్ అధ్యక్షత వహించగా వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ఇన్‌టాక్ కన్వీనర్ పి.అనూరాధారెడ్డి, డా.శ్రీనివాసన్, చరిత్రకారులు ప్రసంగించారు.

వార్త

31 Mar 2026 - Page 2

# చరిత్రకారుల కొత్త ఆవిష్కరణలు పరిశోధనలు మానవాళికి అందించాలి

**-ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి**

**నాంపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :** నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికత యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు వి.బాలకృష్ణారెడ్డి సూచించారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటకశాఖ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రసఝురి విద్యాత్మక ప్రసంగాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిధ్వనించే గతం: సమాజాన్ని తీర్చిదిద్దే చరిత్ర, వారసత్వం అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య వి.బాలకృష్ణారెడ్డి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేథస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవరీతిలో చరిత్రను భావితరాలకు ఉపయోగపడే విధంగా అందించాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావవు కీలకోపన్యాసంలో సాహిత్యం తరతరాల వారసత్వ సంపదని, చరిత్రకారులు సాహిత్యం, సంస్కృతి, చరిత్రలను ఆయా కాలమానాలకు అనుకూలంగా కొంగ్రొత్త విశ్లేషణలతో, నైపుణ్యాలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయం వ్యక్తపరిచారు. గడిచిన ప్రతీ నిముషం చరిత్రలో ఒక భాగమేనని, గతానికి వర్తమానానికి అనుసంధానమే చరిత్రని ఆయన గుర్తుచేశారు. నేటి సామాజిక మాధ్యమాల వివరీత పోకడల ద్వారా భవిష్యత్ కాలంలో అబద్ధాలే చరిత్రగా నిలిచిపోయే ప్రమాదముందని తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. ఇన్‌టాక్ కన్వీనర్ పి.అనురాధారెడ్డి మాట్లాడుతూ గోల్కొండ ప్రాంత సంస్కృతి వారసత్వంగా, వాణిజ్య పరంగా విశ్వవ్యాప్తం చెందిందని అన్నారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలను రక్షించి, పునరుద్ధరించి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ చరిత్రకారుడు, న్యూరో సర్జన్ డా. రాజారెడ్డి ప్రాకృత భాష నుండి తెలుగు ఆవిర్భావ వికాసాన్ని విశదీకరించారు. విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటక శాఖాధిపతి డా. వనయ ఉదయ్ సభకు అధ్యక్షత వహించగా, చరిత్రశాఖ అధ్యాపకుడు డా. శ్రీనివాసన్ కార్యక్రమాన్ని సమన్వపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో వివిధ అంశాలపై ప్రముఖ చరిత్రకారులు ప్రసంగించారు.



**సభలో ప్రసంగిస్తున్న వి.బాలకృష్ణారెడ్డి, నిత్యానందరావు, అనురాధారెడ్డి, రాజారెడ్డి, వనజ ఉదయ్ తదితర అతిథులు**

వార్త

31 Mar 2026 - Page 2

# చరిత్రకారుల కొత్త ఆవిష్కరణలు పరిశోధనలు మానవాళికి అందించాలి

**-ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి**



సభలో ప్రసంగిస్తున్న వి.బాలకృష్ణారెడ్డి, నిత్యానందరావు, అనురాధారెడ్డి, రాజారెడ్డి, వనజ ఉదయ్ తదితర అతిథులు

**నాంపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :** నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికత యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు వి.బాలకృష్ణారెడ్డి సూచించారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటకశాఖ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రసఝురి విద్యాత్మక ప్రసంగాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిధ్వనించే గతం: సమాజాన్ని తీర్చిదిద్దే చరిత్ర, వారసత్వం అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య వి.బాలకృష్ణారెడ్డి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేథస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవరీతిలో చరిత్రను భావితరాలకు ఉపయోగపడే విధంగా అందించాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు కీలకోపన్యాసంలో సాహిత్యం తరతరాల వారసత్వ సంపదని, చరిత్రకారులు సాహిత్యం, సంస్కృతి, చరిత్రలను ఆయా కాలమానాలకు అనుకూలంగా కొంగ్రొత్త విశ్లేషణలతో, నైపుణ్యాలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయం వ్యక్తపరిచారు. గడిచిన ప్రతీ నిముషం చరిత్రలో ఒక భాగమేనని, గతానికి వర్తమానానికి అనుసంధానమే చరిత్రని ఆయన గుర్తుచేశారు. నేటి సామాజిక మాధ్యమాల విపరీత పోకడల ద్వారా భవిష్యత్ కాలంలో అబద్ధాలే చరిత్రగా నిలిచిపోయే ప్రమాదముందని తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. ఇన్‌టాక్ కన్వీనర్ పి.అనురాధారెడ్డి మాట్లాడుతూ గోల్కొండ ప్రాంత సంస్కృతి వారసత్వంగా, వాణిజ్యపరంగా విశ్వవ్యాప్తం చెందిందని అన్నారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలను రక్షించి, పునరుద్ధరించి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ చరిత్రకారుడు, న్యూరో సర్జన్ డా. రాజారెడ్డి ప్రాకృత భాష నుండి తెలుగు ఆవిర్భావ వికాసాన్ని విశదీకరించారు. విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటక శాఖాధిపతి డా. వనయ ఉదయ్ సభకు అధ్యక్షత వహించగా, చరిత్రశాఖ అధ్యాపకుడు డా. శ్రీనివాసన్ కార్యక్రమాన్ని సమన్వపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో వివిధ అంశాలపై ప్రముఖ చరిత్రకారులు ప్రసంగించారు.

వార్త

31 Mar 2026 - Page 2

# చరిత్రకారుల కొత్త ఆవిష్కరణలు పరిశోధనలు మానవాళికి అందించాలి

**-ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి**

**నాంపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :** నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికత యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు వి.బాలకృష్ణారెడ్డి సూచించారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటకశాఖ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రసఝరి విద్యాత్మక ప్రసంగాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిధ్వనించే గతం: సమాజాన్ని తీర్చిదిద్దే చరిత్ర, వారసత్వం అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య వి.బాలకృష్ణారెడ్డి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేథస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవరీతిలో చరిత్రను భావితరాలకు ఉపయోగపడే విధంగా అందించాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావవు కీలకోపన్యాసంలో సాహిత్యం తరతరాల వారసత్వ సంపదని, చరిత్రకారులు సాహిత్యం, సంస్కృతి, చరిత్రలను ఆయా కాలమానాలకు అనుకూలంగా కొంగ్రొత్త విశ్లేషణలతో, నైపుణ్యాలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయం వ్యక్తపరిచారు. గడిచిన ప్రతీ నిముషం చరిత్రలో ఒక భాగమేనని, గతానికి వర్తమానానికి



**సభలో ప్రసంగిస్తున్న వి.బాలకృష్ణారెడ్డి, నిత్యానందరావు, అనురాధారెడ్డి, రాజారెడ్డి, వనజ ఉదయ్ తదితర అతిథులు**

అనుసంధానమే చరిత్రని ఆయన గుర్తుచేశారు. నేటి సామాజిక మాధ్యమాల విపరీత పోకడల ద్వారా భవిష్యత్ కాలంలో అబద్ధాలే చరిత్రగా నిలిచిపోయే ప్రమాదముందని తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. ఇన్‌టాక్ కన్వీనర్ పి.అనురాధారెడ్డి మాట్లాడుతూ గోల్కొండ ప్రాంత సంస్కృతి వారసత్వంగా, వాణిజ్య పరంగా విశ్వవ్యాప్తం చెందిందని అన్నారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలను రక్షించి, పునరుద్ధరించి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ చరిత్రకారుడు, న్యూరో సర్జన్ డా. రాజారెడ్డి ప్రాకృత భాష నుండి తెలుగు ఆవిర్భావ వికాసాన్ని విశదీకరించారు. విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటక శాఖాధిపతి డా. వనయ ఉదయ్ సభకు అధ్యక్షత వహించగా, చరిత్రశాఖ అధ్యాపకుడు డా. శ్రీనివాసన్ కార్యక్రమాన్ని సమన్వపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో వివిధ అంశాలపై ప్రముఖ చరిత్రకారులు ప్రసంగించారు.

సాక్షి

డిమాండ్ నమోదు కాగా, ఈ ఏడాది మార్చి కాం. ఆ మేరకు ఏర్పాట్లు కూడా పూర్తి చేశాం.

# కృత్రిమ మేధస్సుతో చరిత్ర పరిశోధన

**ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి**

నాంపల్లి: నేటి సాంకేతిక యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలను, నూతన ఆవిష్కరణలను, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు వి.బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాంపల్లిలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సులో మాట్లాడారు. నేటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేధస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవ రీతిలో చరిత్రను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా జాతికి అందించాలని పేర్కొన్నారు. తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు కీలకోపన్యాసం చేశారు.



మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి

సాహిత్యం తరతరాలకు వారసత్వ సంపద అని, చరిత్రకారులు సాహిత్యం, సంస్కృతి, చరిత్రను ఆయా కాలమానాలకు అనుకూలంగా సరికొత్త విశ్లేషణలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఇన్టాక్ కన్వీనర్ పి.అనూరాధారెడ్డి, ప్రముఖ చరిత్రకారులు, న్యూరో సర్జన్ డాక్టర్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో చరిత్ర పరిశోధన

**ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి**

నాంపల్లి: నేటి సాంకేతిక యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలను, నూతన ఆవిష్కరణలను, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు వి.బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాంపల్లిలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సులో మాట్లాడారు. నేటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేధస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవ రీతిలో చరిత్రను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా జాతికి అందించాలని పేర్కొన్నారు. తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు కీలకోపన్యాసం చేశారు. సాహిత్యం తరతరాలకు వారసత్వ సంపద అని, చరిత్రకారులు సాహిత్యం, సంస్కృతి, చరిత్రను ఆయా కాలమానాలకు అనుకూలంగా సరికొత్త విశ్లేషణలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఇన్‌టాక్ కన్వీనర్ పి.అనూరాధారెడ్డి, ప్రముఖ చరిత్రకారులు, న్యూరో సర్జన్ డాక్టర్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి

# కృత్రిమ మేధస్సుతో చరిత్ర పరిశోధన

**ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి**

నాంపల్లి: నేటి సాంకేతిక యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలను, నూతన ఆవిష్కరణలను, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు వి.బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాంపల్లిలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సులో మాట్లాడారు. నేటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేధస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవ రీతిలో చరిత్రను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా జాతికి అందించాలని పేర్కొన్నారు. తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు కీలకోపన్యాసం చేశారు. సాహిత్యం తరతరాలకు వారసత్వ సంపద అని, చరిత్రకారులు సాహిత్యం, సంస్కృతి, చరిత్రను ఆయా కాలమానాలకు అనుకూలంగా సరికొత్త విశ్లేషణలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఇన్‌టాక్ కన్వీనర్ పి.అనూరాధారెడ్డి, ప్రముఖ చరిత్రకారులు, న్యూరో సర్జన్ డాక్టర్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి**

ABN ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



సదస్సులో మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

# చరిత్ర పరిశోధనలో ఏఐని ఉపయోగించాలి

- **ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్ సిటీ, మార్చి30 (ఆంధ్రజ్యోతి) :** నేటి సాంకేతికత యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలను, నూతన ఆవిష్కరణలను, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఉందని, చరిత్ర పరిశోధనలో ఏఐని ఉపయోగించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. తెలుగు వర్సిటీ చరిత్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ కళామందిరంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ ఏఐని ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా చరిత్రను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా అందించాలన్నారు. వీసీ నిత్యానందరావు మాట్లాడుతూ నేటి సామాజిక మాధ్యమాల విపరీత పోకడల ద్వారా భవిష్యత్ కాలంలో అబద్ధాలే చరిత్రగా నిలిచిపోయే ప్రమాదముందన్నారు. ఇన్ టాక్ కన్వీనర్ పి.అనురాధారెడ్డి మాట్లాడుతూ గోల్కొండ ప్రాంత సంస్కృతి వారసత్వంగా వాణిజ్యపరంగా విశ్వవ్యాప్తం చెందిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ చరిత్రకారులు, న్యూరో సర్జన్ రాజారెడ్డి , చరిత్ర శాఖాధిపతి వనజా ఉదయ్, అధ్యాపకులు శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
31 Mar 2026 - Page 9

# చరిత్ర పరిశోధనలో కృత్రిమ మేధస్సును ఉపయోగించాలి - ఆచార్య బాల కృష్ణారెడ్డి

హైదరాబాద్ సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ (మార్చి 30): నేటి సాంకేతికత యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలను, నూతన ఆవిష్కరణలను, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణా ప్రభుత్వ ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు వి.బాలకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని చరిత్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం వర్శిటీలోని ఎన్.టి.ఆర్. కళా మందిరంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేధస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవ రీతిలో చరిత్రను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా జాతికి అందించాలని పేర్కొన్నారు. వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు కీలకోపన్యాసం చేస్తూ, సాహిత్యం తరతరాల వారసత్వ సంపద అని చరిత్రకారులు సాహిత్య, సంస్కృతి, చరిత్రలను ఆయా కాలమానాలకు అనుకూలంగా సరికొత్త విశ్లేషణలతో, నైపుణ్యాలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయపడ్డారు. గడిచిపోయిన ప్రతి నిముషం చరిత్రలో ఒక భాగమని, గతానికి, వర్తమానానికి అనుసంధానమే చరిత్ర అని గుర్తుచేశారు. నేటి సామాజిక మాధ్యమాల విపరీత పోకడల ద్వారా భవిష్యత్ కాలంలో అబద్ధాలే చరిత్రగా నిలిచిపోయే ప్రమాదముందని ఆవేదనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఇన్ టాక్ కన్వీనర్ పి.అనూరాధారెడ్డి మాట్లాడుతూ గోల్కొండ ప్రాంత సంస్కృతి వారసత్వంగా



వాణిజ్యపరంగా విశ్వవ్యాప్తం చెందిందని తెలియజేశారు. తెలంగాణా పర్యాటక ప్రాంతాలను రక్షించి, పునరుద్ధరించి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంస్కృతం, ఉర్దూ, పర్షియన్, మరాఠీ, కన్నడ భాషలు మనకు తెలియకుండానే తెలుగు భాషలో ఇమిడిపోయాయన్నారు. కార్యక్రమంలో ప్రముఖ చరిత్రకారులు, న్యూరో సర్జన్ డా.రాజారెడ్డి ప్రాకృతభాష నుండి తెలుగు ఆవిర్భావ వికాసాన్ని వివరించారు. వర్శిటీ చరిత్ర, సంస్కృతి, పర్యాటక శాఖాధిపతి డా. వనజా ఉదయ్ అధ్యక్షత వహించగా, చరిత్ర శాఖ అధ్యాపకులు డా. శ్రీనివాసన్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. తదనంతరం జరిగిన సదస్సులలో వివిధ అంశాలపై ప్రముఖ చరిత్రకారులు ప్రసంగించారు.

# చరిత్రకారులు మరిన్ని వాస్తవాలు వెలికితీయాలి



సదస్సులో ప్రసంగిస్తున్న ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు వి. బాలకృష్ణారెడ్డి

తెలుగు యూనివర్సిటీ, మార్చి 30 : నేటి సాంకేతిక యుగంలో చరిత్రకారులు మరిన్ని పరిశోధనలు సాగించి వాస్తవాలు మానవాళికి అందించాలని ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు వి. బాలకృష్ణారెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, చరిత్ర, సంస్కృతి, పర్యాటక శాఖ, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సంస్కృతి శాఖ సంయుక్తాధ్వర్యంలో నాంపల్లిలోని వర్సిటీ ఆడిటోరియంలో 'రసఝరి'(విద్యాత్మక ప్రసంగాలు) పేరుతో జరగనున్న రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సులు సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రతిధ్వనించే గతం, సమాజాన్ని తీర్చిదిద్దే చరిత్ర, వారసత్వం అనే అంశంపై జరిగిన సదస్సులో బాలకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ వాస్తవరీతిలో చరిత్రను భావితరాలకు ఉపయోగపడేలా అందించాలన్నారు. తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య నిత్యానందరావు మాట్లాడుతూ.. గతానికి, వర్తమానానికి అనుసంధానం చేసేది చరిత్ర అని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో సామాజిక మాధ్యమాల విపరీత పోకడల నేపథ్యంలో అబద్ధాలే చరిత్రగా భవిష్యత్‌లో నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలోని వివిధ పర్యాటక ప్రాంతాలను పరిరక్షించి పునరుద్ధరించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఇంటాక్ కన్వీనర్ అనూరాధారెడ్డి ప్రభుత్వానికి గుర్తు చేశారు. ప్రాకృతభాష నుంచి తెలుగు భాష అవిర్భావ వికాసాన్ని ప్రముఖ చరిత్రకారులు డాక్టర్ డాక్టర్ రాజారెడ్డి వివరించారు. మంగళవారం ఈ సదస్సు కొనసాగుతుందని తెలుగు వర్సిటీ శాఖాధిపతి డాక్టర్ వనజా ఉదయ్, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసన్ తెలిపారు.